RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY
నిజం మా నైజం
PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి : 13 సంచిక : 269 మంగళవారం, ఫిబ్రవరి 17 2026, పేజీలు - 8 వెల : 3/-




## సంజీవని ప్రాజెక్టు, ఆర్టీజీఎస్, అమరావతిపై
# బిల్ గేట్స్ ప్రశంసలు

**అమరావతి, ఫిబ్రవరి 16:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో కలిసి సచివాలయంలో ఆర్టీజీఎస్ కేంద్రాన్ని గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ సందర్శించారు. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని పరిశీలించారు బిల్ గేట్స్. రియల్ టైమ్ గవర్నెన్సు ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ముఖ్యమంత్రి వివరించారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, సంజీవని ప్రాజెక్టు, రాజధాని అమరావతి ప్రాజెక్టుల గురించి బిల్ గేట్స్ తెలుసుకన్నారు. ఆర్టీజీఎస్‌లోని డిస్ ప్లే వాల్స్‌పై ప్రజెంటేషన్లను పరిశీలించారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలను అనుసంధానించామని సీఎం వివరించారు. డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందన్నారు గేట్స్. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్‌లో సమాచారాన్ని సేకరించి, వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్టు గేట్స్‌కు సీఎం తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాలసీల అమలుపై ప్రజాభిప్రాయం సేకరిస్తున్న తీరును గేట్స్ పరిశీలించారు. కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ద్వారా జీఎస్డీపీ పెరుగుదలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని బిల్ గేట్స్ ప్రశ్నించారు. బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో ల్యాండ్ రికార్డులు భద్రపరుస్తున్నామని... అలాగే, భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ వంటి విధానాలతో పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు. ట్యాక్స్ కలెక్షన్ ప్రక్రియ అద్భుతంగా ఉందని గేట్స్ కొనియాడారు. జీఎస్టీ విధానంతో దేశంలో పన్నుల వసూళ్లు కూడా గణనీయంగా పెరిగిందని సీఎం చంద్రబాబు తెలిపారు. తమ గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లాలో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు అమలు గురించి బిల్ గేట్స్ అడిగి తెలుసుకున్నారు. బ్లడ్ ప్రెషర్, డయాబెటీస్ లాంటి పరీక్షల వివరాలను ఎలా నమోదు చేస్తున్నారని తెలుసుకున్నారు. కుప్పంలో అమలు చేసిన



సంజీవని ప్రాజెక్టు చాలా చక్కగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ దట్స్ నైస్ అంటూ బిల్ గేట్స్ వ్యాఖ్యానించారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను అనుసరించి వారి లైఫ్ స్టైల్, ఆహారం తదితర అంశాల్లో సలహాలు ఇస్తున్నామని అధికారులు తెలిపారు. ఏఐ వినియోగంతో ప్రజారోగ్య సేవలను మరింత మెరుగుపరిచేలా చూస్తున్నామని సీఎం తెలుపగా.. గ్రేట్ అంటూ కితాబిచ్చారు బిల్ గేట్స్. బయో డిజైన్ ద్వారా వైద్య సేవలు అందించే విధానాలను గేట్స్ అడిగి తెలుసుకున్నారు. డయాగ్నోస్టిక్ సేవలు తక్కువ వ్యయానికే అందితే పేదలకు వెసులుబాటు ఉంటుందని గేట్స్ తెలిపారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాజధానిలో 30 శాతం గ్రీన్ అండ్ బ్లూ ప్రణాళిక బాగుందంటూ బిల్ గేట్స్ వ్యాఖ్యానించారు. రాజధాని నిర్మాణ తీరును ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించగా.. 'గ్రేట్ వర్క్' అంటూ బిల్ గేట్స్ కితాబిచ్చారు.

## బీజేపీ ఓట్ల శాతం
# పెరిగింది



**హైదరాబాద్:** తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు తెలిపారు. ఈ ఎన్నికల్లో పార్టీ ఓట్ల శాతం గణనీయంగా పెరిగిందని తెలిపారు. గతంతో పోలిస్తే ఎక్కువ స్థానాల్లో బీజేపీ విజయం సాధించడం పార్టీ బలోపే తానికి సంకేతమని పేర్కొన్నారు. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకు ఇతర పార్టీలు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలిచారని రామచందర్ రావు అన్నారు. భైంసాలో బీజేపీ విజయం సాధించకుండా చేయాలని చాలా ప్రయత్నాలు జరిగాయని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 15 మున్సిపాలిటీల్లో బీజేపీ గట్టిపోటీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఇది రాష్ట్రంలో బీజేపీ ప్రభావం పెరుగుతున్న దానికి నిదర్శనమని రామచందర్ రావు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు.

## మున్సిపల్ చైర్మన్ ఎన్నికల పరిశీలకులను
# ప్రకటించిన కేటీఆర్

**హైదరాబాద్ :** మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియలో అధికార కాంగ్రెస్ పార్టీ కొనసాగి స్తున్న అరాచకాలు, కుట్రల నేపథ్యంలో బీఆర్ఎస్ అప్రమత్త మైంది. ఎన్నికలు జరగనున్న కీలకమైన హంగ్ మున్సిపాలిటీల కోసం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేకంగా ఎన్నికల ఇంఛార్జిలను నియమి ంచారు. ఈ మేరకు కేటీఆర్ ఆయా మున్సిపాలిటీల స్థానిక



నాయకత్వం, నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఇంఛార్జిలతో స్వయంగా మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. స్థానికంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అక్రమ కిడ్నాప్‌లు, బెదిరింపులు, పోలీసుల దుర్వినియోగం వంటి అంశాలను అడిగి తెలుసుకున్న కేటీఆర్.. పార్టీ స్థానిక నాయకత్వానికి అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ అరాచకాల నేపథ్యంలో స్థానిక నాయకత్వానికి అన్ని విధాలా అండగా నిలబడేందుకు, ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు పార్టీ తరఫున సీనియర్ నాయకులను ప్రత్యేక ఇంఛార్జిలుగా పంపుతున్నట్లు ప్రకటించారు. కేటీఆర్ ఆదేశాల మేరకు పార్టీ సీనియర్ నేతలు వెంటనే తమకు కేటాయించిన మున్సిపాలిటీలకు బయలుదేరి వెళ్లారు. రేపు ఎన్నికలు జరగనున్న 8 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ స్పష్టంగా చైర్మన్ పీఠాలను గెలుచుకునే అవకాశం ఉన్నందున, ఈ ఎన్నికలను పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. 8 పట్టణాలకు సీనియర్ నేతలను ఇంఛార్జిలుగా నియమించారు.

## 11 మున్సిపాలిటీల్లో చైర్మన్ ఎన్నిక వాయిదా

- దాడులు, ఉద్రిక్తతలు, బలప్రదర్శనలు
- హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల వద్ద ఉద్రిక్తత
- కౌన్సిలర్లను కిడ్నాప్ చేశారని కేసులు
- పలుచోట్ల కార్యకర్తల ఆందోళనలు

**హైదరాబాద్ :** తెలంగాణలోని పురపాలిక సంఘాల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా పలు చోట్ల తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు మధ్య తోపులాట చోటు చేసుకున్నాయి. మరికొన్నిచోట్ల ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఉద్రిక్తతలు, ఇతర కారణాలతో తెలంగాణ వ్యాప్తంగా 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా పడింది. 11 మున్సిపాలిటీల్లో చైర్మన్ ఎన్నిక వాయిదా : తెలంగాణ వ్యాప్తంగా పలు కారణాల వల్ల 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా పడింది. తొర్రూర్, ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్‌నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నాకల్, జనగాంలో చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నికను అధికారులు వాయిదా వేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలో చైర్మన్ ఎన్నిక సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తొర్రూరులో 16 వార్డులు ఉండగా బీఆర్ఎస్?-9, కాంగ్రెస్ -7 గెలుచుకున్నాయి. దీంతో ఎక్స్ అఫీషియో ఓట్లు కీలకంగా మారాయి. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఎక్స్‌అఫీషియో ఓట్లతో బలాబలాలు సమానమయ్యాయి. ఈ నేపథ్యంలో కడియం కావ్య ఓటుపై అభ్యంతరం చేస్తూ బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. వరంగల్‌లో ఎక్స్‌అఫీషియో సభ్యురాలిగా కావ్య పేరు ఉందని ఆరోపిస్తూ మున్సిపల్ కమిషనర్‌కు బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు ఒకరికొకరు పోటాపోటీగా నినాదాలు చేసుకున్నారు. ఒక దశలో ఇరువర్గాల వాళ్లు దాడి చేసుకునేంత పరిస్థితి వచ్చింది. ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత : ఇబ్రంహీపట్నం మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ రేపటికి ఎన్నిక వాయిదా పడటం తో ఆందోళన నెలకొంది. కాంగ్రెస్., బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. మహబూబాబాద్ జిల్లా డోర్న కల్ మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. కోరం లేకపోవడంతో ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం రేపటికి వాయిదా పడింది. ప్రమాణస్వీకారానికి 21 మంది సభ్యులు హాజరుకాకపోవడంతో వాయిదా వేశారు



## అభివృద్ధిలో సహకారాన్ని అందించేందుకు
# భారత్ ముందడుగు

- ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో ప్రారంభించిన ప్రధాని మోదీ
- దిల్లీలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు హాజరైన ప్రధాని మోదీ
- భారత్ మండపం, సుష్మాస్వరాజ్ భవన్, అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహణ
- దిల్లీ: ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు హాజరైన 20 దేశాల అధినేతలు

**న్యూ ఢిల్లీ :** దిల్లీలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పోను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎక్స్‌పోలో పాల్గొన్న స్టార్టప్‌లతో మోదీ సంభాషించారు. వివిధ స్టాళ్లను సందర్శించిన ప్రధాని, ఎక్స్‌పోలో పాల్గొన్న కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. ఏఐ పర్యావరణ వ్యవస్థలో అంతర్జాతీయ సహకారాన్ని ప్రదర్శించే 600 కి పైగా అధిక సంభావ్య స్టార్టప్‌లు, 13 దేశ పెవిలియన్‌లు ఎక్స్‌పోలో పాల్గొన్నాయి. ప్రపంచ సాంకేతిక సంస్థలు, స్టార్టప్‌లు, విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అంతర్జాతీయ భాగస్వాములను ఈ ఎక్స్‌పో ఒకచోట చేర్చింది. భారత్ వేగవంతమైన అభివృద్ధికి ఏఐ సమ్మిట్ నిదర్శనమని, ప్రపంచ అభివృద్ధిలో సహకారాన్ని అందించేందుకు భారత్ ముందడుగు వేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. సోమవారం నుంచి శుక్రవారం (ఫిబ్రవరి 20) వరకు ఢిల్లీలోని భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026 జరగనుంది. ఈ సమ్మిట్ ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సమ్మిట్‌కు హాజరుకావాల్సిందిగా ప్రపంచ నాయకులను, ప్రతినిధులను, పరిశ్రమల నాయకులను స్వాగతించారు 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' (అందరికీ సంక్షేమం, అందరికీ ఆనందం) అనే థీమ్‌తో జరుగుతున్న ఈ సమ్మిట్ గురించి ప్రధాని మాట్లాడుతూ..



ప్రపంచ దేశాల పురోగతి కోసం కృత్రిమ మేథస్సును వినియోగించుకోవడం మన ఉమ్మడి నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఇది ప్రగతిశీల భవిష్యత్తును రూపొందిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, పాలన వంటి అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి పేర్కొన్నారుఈ సమ్మిట్ వల్ల డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తివంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరుగుతుందని ప్రధాని అభిప్రాయపడ్డారు. కాగా, శుక్రవారం వరకు ఐదు రోజుల పాటు జరగనున్న ఈ సమ్మిట్‌లో 45 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటున్నారు.

## కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయజెండా
# తటస్థంగా బీఆర్ఎస్

**కరీంనగర్ :** మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ రేపిన కార్పొరేషన్ ఏదైనా ఉందంటే అది కరీంనగర్ మాత్రమే. కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ.. మేయర్ పీఠాన్ని దక్కించుకునేందుకు అవసరమైన మెజార్టీ మాత్రం అందుకోలేదు. ఈ నేపథ్యంలోనే స్వతంత్రులు, ఇతర పార్టీలకు చెందిన కార్పొరేటర్లను తమ వైపు



తిప్పుకునేందుకు బీజేపీ ప్రయత్నాలు చేయగా.. వాటిని చిత్తు చేస్తూ.. కాంగ్రెస్ పార్టీ కూడా రంగంలోకి దిగింది. కేంద్రమంత్రి బండి సంజయ్ నేతృత్వంలో పలువురు ఇండిపెండెంట్లు, ఇతర పార్టీల నేతలు బీజేపీ కండువా కప్పుకోగా.. ఆ తర్వాత మాట మార్చారు. ఇక కరీంనగర్ మేయర్ పీఠం రేసులో తాము కూడా ఉన్నామని కాంగ్రెస్ పార్టీ కూడా ప్రకటించడంతో.. తీవ్ర సంచలనంగా మారింది. మేయర్ ఎన్నిక సమయానికి ఏదైనా జరగొచ్చని స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం, ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, ఇండిపెండెంట్లు కలిసి ఎలాగైనా కరీంనగర్ కార్పొరేషన్‌ను దక్కించుకోవాలని చక్రం తిప్పినా అది ఫలించలేదు. ఈ నేపథ్యంలోనే మేయర్ ఎన్నిక పూర్తయ్యే వరకు ఏం జరుగుతుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే తాజాగా జరిగిన కరీంనగర్ మేయర్ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి విజయం సాధించారు. కరీంనగర్ కార్పొరేషన్‌లోని మొత్తం 66 డివిజన్లకు గాను బీజేపీ 30 డివిజన్లలో గెలిచింది. అయితే మేయర్‌ను ఎన్నుకునే ప్రక్రియకు కొద్దిసేపటి ముందే.. తాము ఈ మేయర్ ఎన్నికకు దూరంగా ఉంటున్నట్లు బీఆర్ఎస్ ప్రకటించడంతో బీజేపీకి మార్గం సుగమం అయింది. బీఆర్ఎస్ పార్టీ తరఫున 9 మంది కార్పొరేటర్లు విజయం సాధించారు.

## హైదరాబాద్‌లో డ్రగ్స్
# ముఠా గుట్టురట్టు

- అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్ అరెస్ట్..

**హైదరాబాద్, ఫిబ్రవరి16 :** హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ అక్రమ రవాణా మరోసారి బయటపడింది. గచ్చిబౌలి ప్రాంతంలో ఈగల్ టీమ్ నిర్వహించిన తనిఖీల్లో కొకైన్ సరఫరా చేస్తున్న ముఠా గుట్టు రట్టైంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా పోలీసులు 32 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్‌తో పాటు మొత్తం ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు.




ఈ కేసులో భాగంగా పోలీసులు కొండాపూర్‌లోని వెంకటరమణ రెసిడెన్సీలో సోదాలు నిర్వహించారు. అక్కడ డ్రగ్స్ నిల్వ చేసి, నగరంలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. డ్రగ్స్‌ను గోప్యంగా నిల్వ చేసి, అవసరమైనప్పుడు వినియోగదారులకు అందించే విధంగా ముఠా పనిచేస్తున్నట్లు వెల్లడైంది. ట్రావెల్స్ బస్సుల ద్వారా రవాణా. పోలీసుల విచారణలో ఈ ముఠా డ్రగ్స్‌ను బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల ద్వారా రవాణా చేస్తున్నట్లు బయటపడింది. ఈ విధంగా రవాణా చేయడం ద్వారా పోలీసులు గుర్తించకుండా ఉండాలని ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ట్రావెల్స్ బస్సులను వినియోగించడం ద్వారా అనుమానం రాకుండా డ్రగ్స్‌ను నగరానికి తీసుకొచ్చినట్లు వెల్లడైంది.

## ఏపీ అభివృద్ధికి గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం కీలక మలుపు

**అమరావతి, ఫిబ్రవరి16 :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్ పర్యటన రాష్ట్రానికి ప్రాముఖ్యతను తెచ్చిపెట్టింది. ఈ మేరకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సామాజిక మాధ్యమం ట్విట్టర్(ఎక్స్)లో ట్వీట్ పెట్టారు. అమరావతి పర్యటనలో భాగంగా బిల్‌గేట్స్‌కు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఆత్మీయ స్వాగతం పలకడం ఆనంద ంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో



కలిసి బిల్‌గేట్స్‌కు ఆత్మీయ స్వాగతం పలకడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పేదరిక నిర్మూలన వంటి రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు విశేషమని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యానికి చూపుతున్న నిబద్ధతను పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర అభివృద్ధిలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించబోతోందని పేర్కొన్నారు. విద్యారంగంలో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం విద్యార్థులకు ఆధునిక విద్యను అందించడంలో సహాయపడుతుందని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ ఆధారిత విద్య, డిజిటల్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధన వంటి విధానాలు విద్యార్థుల నైపుణ్యాలను పెంచడంలో కీలకంగా ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని చెప్పుకొచ్చారు. ఆరోగ్య రంగంలో గేట్స్ ఫౌండేషన్ సహకారం ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడంలో కీలక పాత్ర పోషించబోతోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. గేట్స్ ఫౌండేషన్ అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తరించడం, టెక్నాలజీ ఆధారిత ఆరోగ్య సేవలను అందించడం వంటి అంశాల్లో భాగస్వామ్యం కీలకమని అన్నారు.

# కుషాయిగూడ కృష్ణ నాగర్ లో సంత్ సేవా లాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు.







కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా కుషాయిగూడ డివిజన్లోని కృష్ణారెడ్డి నగర్ బంజారా కాలనీలో బంజారా వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి, బంజారా సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. బంజారా వంశంలో ధైర్యం, సాహసం కలిగించి, ఆధ్యాత్మిక కిరణాలు ప్రసరింప చేయడానికి జన్మించిన మహనీయుడు సంత్ సేవాలాల్. 1739లో రాయలు ఏలిన రాయల సీమలో గుత్తి లో అవతరించిన వర ప్రసాదం సేవాలాల్. సప్త మాతృకల ఆశీస్సులతో దివ్య తేజమై వెలిగిన శక్తి పుంజం సంత్ సేవాలాల్ ని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ విఠల్ నాయక్ మాట్లాడుతూ - శ్రీ సంత్ సేవాలాల్ గారుఏక్ జాత్, ఏక్ వాత్, ఏక్ సాత్ అనే ఆలోచన తో ప్రజలను ఏకం చేశారన్నారు. విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని, పూర్వీజులు అందించిన విలువలు, సంప్రదాయం మరిచిపోవద్దని చాటిన మహాత్ముడన్నారు. 12 ఏళ్ల వయస్సు లో భృగరాజు గురువు సమక్షంలో దీక్ష పొంది, జంతుబలులను నిరసించి, అమ్మవారికి పొంగలిని నైవేద్యం పెట్టి, భక్తి సాగరంలో మునిగాడు.
తినడానికి తిండి లేకున్నా ధర్మాన్ని వదలక, సథ్లీ పూజ, హోలీ సంప్రదాయ పండుగలతో ప్రజల్లో ధార్మిక భావన పెంచి, భక్తి మార్గం లో నడవాలని ప్రజలకు బోధించాడన్నారు. ఆధ్యాత్మిక చైతన్యంతో నిండి, విలువలు విద్యను ఆర్జించి, నాగరికతతో జీవిస్తూ, ఇతర మతాల్లోకి చేరకుండా, తన ధర్మాన్ని కాపాడుకోవటం అనే సూత్రాలతో ఉద్యమించిన సంత్ సేవాలాల్ మహారాష్ట్ర లో సమాధి పొంది, సేవా నిరతి ని, ఆధ్యాత్మిక చింతనను, భగవత్ తత్వాన్ని పంచిన ఈయన, అందరికి మార్గదర్శకుడన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సాయిలు, కానిస్టేబుల్ జైపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ టిల్లు యాదవ్, మూర్తుజా, ప్రకాష్ రెడ్డి, జై, హీరాలాల్ నాయక్ లు మరియు బంజారా వెల్ఫేర్ & యూత్ నాయకులు గుగులోత్ వెంకటేష్, శేఖర్, జి శంకర్, సురేష్, వినోద్, డి మల్లేష్, జి కుమార్, పి ప్రశాంత్, ఎల్ రమేష్, జే. జయిల్ సింగ్, బి రాజేందర్, ఈ రాజేష్, ఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మారు మోగిన శివాలయం. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు







గాజులరామారం వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.. శివరాత్రి పర్వదిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం లోని మెట్టుకాని గూడ లో శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి (శివాలయం) దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో పాల్గొని శివుని దర్శించుకుని వారి ఉపవాసాలను చెల్లించుకున్నారు. శివాలయాలను దర్శించుకుని ఆ పరమశివుడికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు విజయ పార్థసారథి మాట్లాడుతూ శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది, అని అన్నారు.. ఆ పరమశివుడి అనుగ్రహంతో ప్రజల అందరి జీవితంలో సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో చీకటిని పారదోలి అందరి జీవితాల్లో కాంతులను నింపాలని ఆకాంక్షించారు. మరోసారి నియోజకవర్గ ప్రజలందరికీ శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ పరిసరాలు భక్తుల శివనామ స్మరణతో మార్మోగుతూ శోభామయం సంతరించుకుంది.. అదేవిధంగా ఈనెల 18,19, 20 వ తారీకు శివాలయంలో ధ్వజస్తంభ నీ నిర్మించడం జరుగుతుంది. కాబట్టి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా భక్తులను కోరిన ఆలయ ప్రధాన అర్చకులు విజయ్ పార్థసారథి. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ఆ పరమశివుడు ఎంతో శక్తివంతుడు కోరిన మొక్కులను, కష్టాలను తీర్చే బోలా శంకరుడు అని అంటారు. అందుకే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కుబడులను చెల్లించుకుంటారు ఎంతటి కష్టానైనా తీర్చే శక్తివంతుడు ఆ పరమ శివుడని ఇక్కడ ప్రజల నమ్మకం. అదేవిధంగా ఆలయ ప్రధాన అర్చకులు విజయ పార్థసారథి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా శివరాత్రి మహోత్సవాన్ని నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# మహాశివరాత్రి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్







నిజాంపేట్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు. సోమవారం నిజాంపేట్ సర్కిల్ 7వ డివిజన్ పరిధిలో 191ఎన్టీఆర్ నగర్ లో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ బాలా త్రిపురసుందరి దేవి సమేత విశ్వేశ్వర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల దేవస్థానం & 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో దేవస్థానంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజల్లో నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించడం జరిగింది. వారు మాట్లాడతూ స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలపై స్వామి దీవెనలు తప్పక ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ వార్డ్ సభ్యులు కూరాకుల రాము, ఆవుల రాము యాదవ్,శ్రీ బాలా త్రిపురసుందరి దేవి సమేత విశ్వేశ్వర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల దేవస్థానం కమిటీ సభ్యులు, 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పరమేశ్వర యూత్ అసోసియేషన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి.

- పాల్గొన్నా డివిజన్ అధ్యక్షులు కప్పెరా సాయి కిరణ్ గౌడ్.





ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా మల్లాపూర్ డివిజన్ ఎన్ టి ఆర్ నగర్ లోని బండబావి కమ్యూనిటీ హాల్ లో పరమేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాందిని క్రికెట్ టోర్నమెంట్ను టాస్ వేసి ప్రారంభించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి మల్లాపూర్ డివిజన్ లో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పరమేశ్వర యూత్ అధ్యక్షులు నాగి ముదిరాజ్ & శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ కు పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్,డివిజన్ అధ్యక్షులు కప్పరా సాయి గౌడ్ , ఎస్. వి.కిట్టు,ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్,జానీ వేణు,సురేష్ గౌడ్,పర్వతాలు,నిక్కీగౌడ్,టిల్లు,వెంకన్న,జయంత్,వినేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా(MMC) మల్కాజ్ గిరి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా గా నియమితులైన శ్రీ వినయ్ కృష్ణ రెడ్డి ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**మేడ్చల్ జిల్లా :** చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు నెమురి మహేష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిధులు కేటాయించాలని కోరారు. నూతన అభివృద్ధి పనులు చేపట్టాలని కమిషనర్ ని కోరారు. తదుపరి వివిధ శాఖల అధికారులను కూడా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కుమార స్వామి, ఎస్. ఏ. రహీమ్, మురళి పంతులు, మహేష్ గౌడ్, వంజరి ప్రవీణ్, గంధం నాగేశ్వర్, శంకర్ బాబు, సాయి రెడ్డి, వెంకట్ రాజు, జి.వి. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ మైనార్టీలకి కుట్టు మిషిన్ల ను పంపిణి చేసినా కప్పెరా సాయి కిరణ్ గౌడ్.






కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా కాప్ర మండలం మల్లాపూర్ లో పెండింగ్ లో ఉన్న కుట్టు మీషిన్ల ని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో సోమవారం లబ్ది దారులకి మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ అందించారు. కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి అనుక్షణం ప్రజల అభ్యున్నతికి పాటుపడే వ్యక్తి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన నిరంతరం సాగుతుందని కప్పెరా సాయి కిరణ్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోనే అన్ని వర్గాల అభివృద్ధి కి పనిచేస్తుంది అని సాయి కిరణ్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అలియాబాద్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం

- చైర్మన్ గా ఎన్నికైన కంటం శిరీష కృష్ణ రెడ్డి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన కౌలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**మేడ్చల్ జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది.మాజీ మంత్రి, ఎమ్మెల్యే చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో అలియాబాద్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం సాధించింది.ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అలియాబాద్ మున్సిపాలిటీ ఇంచార్జిగా వ్యవహరించగా గెలుపొందిన కౌన్సిలర్లకు, అలాగే చైర్మన్‌గా ఎన్నికైన కంటం శిరీష కృష్ణ రెడ్డి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అలియాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని ఆయన పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైసిగారి శ్రీనివాస్, కొలన్ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని సీఎం క్రిస్మస్ విందుకు ఆహ్వానించి కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పాస్టర్స్ మరియు క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులు.



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..**
కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ని నియోజకవర్గంలోని వివిధ డివిజన్లు నుండి వచ్చిన పాస్టర్స్ మరియు క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులు నిర్వహిస్తున్న సీఎం క్రిస్మస్ విందుకు ముఖ్యఅతిథిగా హాజరవ్వాలని ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్స్ మరియు క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులు గొడి శేఖర్, రవికుమార్, సంజీవ్ కుమార్, క్రిష్ దాస్, డేవిడ్ శెట్టి,ఏసురత్నం, సుధాకర్, స్వీట్ బాబు మరియు వివిధ డివిజన్లో గల పాస్టర్స్ మరియు క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు..

## గుమ్మడిదల మున్సిపాలిటీ తొలి వైస్ చైర్మన్‌గా ఎన్నికైన చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి కి హృదయపూర్వక శుభాకాంక్షలు.



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పారదర్శక పాలన అందిస్తూ గుమ్మడిదల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నాము. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, స్వచ్ఛత మరియు ప్రజా సేవల విస్తరణలో కొత్త దిశను చూపాలని కోరుకుంటున్నాము. మీ నాయకత్వంలో గుమ్మడిదల మున్సిపాలిటీ మరింత పురోగతి సాధించి, ఆదర్శ పట్టణంగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరోసారి హార్దిక శుభాకాంక్షలు.

## సీనినియర్ నాయకులు నార్ల సురేష్ పళ్ళు ఆలయాలలో పూజలు



**వస్తువా తెలంగాణా డైలీ న్యూస్./..**మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మచ్చ బొల్లారం లోని పురాతనమైన మల్లన్న గుడిని బి ఆర్ ఎస్ నాయకులు దర్శించుకున్నా రూ ఆలయ నిర్వాహకులు పోల్కంపల్లి వినయ్ గారు నాయకులను ఘనంగా సన్మానించారు సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ 200 సంవత్సరాల అతి పురాతనమైన దేవాలయం అని ప్రతిఏటా మహాశివరాత్రికి పోల్కంపల్లి వంశోద్ధారకం ఆధ్వర్యంలో బోనాలు ఒగ్గు కథ అగ్నిగుండాలు ఉక్కు గొలుసు తెంపుట అన్నప్రసాద వితరణ ఘనంగా ఏర్పాటు చేస్తారు కోరిన కోరికలు తీర్చే దేవుడని మా యొక్క ప్రగాఢ విశ్వాసం అని భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామిని వేడుకుంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు వినయ్ ఢిల్లీ పరమేష్ వంశీ మహేష్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# సదాశివపేట 26వ వార్డుఅపర్ణ శివరాజ్ పాటిల్ హైట్రిక్ గెలుపు పురస్కరించుకొని మహా పాదయాత్ర





**సదాశివపేట వాస్తవ తెలంగాణన్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో 26వ వార్డు వాడు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా గెలుపొందిన అపర్ణ శివరాజ్ పార్టీల గారి గెలుపు పురస్కరించుకొని ఈరోజు ఉదయము సదశివాపేట లోని బసవేశ్వర మందిరంలో పూజలు నిర్వహించి కందిలోని శ్రీ కేతిక సంగమేశ్వర ఆలయంలో పూజల నిర్వహించి అక్కడ ఆలయ చైర్మన్ శ్రీ బుగ్గనగారి మల్లికార్జున్ పాదయాత్రకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు అనంతరం కౌలంపేట్ మీదుగా గణేష్ గడ్డ చేరుకొని ఆలయ చైర్మన్ స్వాగతం పలికి పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్, గందిగా రాజుఅన్మిశెట్టి జయప్రకాష్,అన్మిశెట్టి రాచప్ప,బత్తుల అనిల్ కుమార్ సాయిపటేల్ అభి అరుణ కుమారు, రెవినప్ప,సురేష్ ప్రవీణ్,వీరుకుమార్ వైద్యనాథ్ సత్యం, సంగమేశ్వ ర్వాసు వీరేందర్ ఈ పాదయాత్రలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# పుష్పాల ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో ఘనంగా బాక్స్ క్రికెట్ టోర్నమెంట్

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**
మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పుష్పాల ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించబడింది. ఈ టోర్నమెంట్‌లో 46 చురుకైన మరియు ఉత్సాహభరితమైన జట్లు పాల్గొని క్రీడాస్ఫూర్తితో పోటీపడ్డాయి. ఈ కార్యక్రమం యువతలో ఐక్యత, ఆరోగ్యం, క్రీడలపై ఆసక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది.టోర్నమెంట్ చివర్లో విజేత జట్టుకు రూ.20,000 నగదు బహుమతి మరియు ట్రోఫీ, అలాగే రన్నర్ జట్టుకు రూ.10,000 నగదు బహుమతి మరియు ట్రోఫీలను జిహెచ్ఎంసి డివిజన్ ప్రెసిడెంట్ పుష్పాల భాస్కర్ చేతుల మీదుగా అందజేశారు. ఆయన హాజరు మరియు సహకారం ఈ కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది.ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రసాద్ నాయుడు, అరుణ్, యల్లేష్ మరియు ముకేష్ మాట్లాడుతూ, పోటీల్లో పాల్గొన్న అన్ని జట్లకు, స్వచ్ఛంద సేవకులకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ, ఇలాంటి సామాజిక కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.అలాగే ఈ కార్యక్రమాన్ని ఘనవిజయంగా నిర్వహించేందుకు సహకరించిన జంకిరాములు , పాల కృష్ణ , పోల్ శ్రీకాంత్ , నేటి రాజు , కోల శ్రీకాంత్ , తాటి రవి, ముకుంద్ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం క్రీడాస్ఫూర్తి, ఐక్యత మరియు ఆనందోత్సాహాల మధ్య మహా శివరాత్రిని ఘనంగా జరుపుకుంటూ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ విచ్చేశారు వారిని శాలువాతో సత్కరించారు అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు.



# మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పీఠం బీ ఆర్ ఎస్ కైవసం





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**
చైర్మన్‌గా జాము రవి, వైస్ చైర్మన్‌గా కొల్తూర్ మోర్సుబాయి శశిరేఖ ఎన్నికమూడుచింతలపల్లి: మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పీఠాన్ని భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్‌గా జాము రవి ఎన్నిక కాగా, వైస్ చైర్మన్‌గా కొల్తూర్ మోర్సుబాయి శశిరేఖ ఎన్నుకోబడ్డారు.మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కౌన్సిలర్లు ఏకగ్రీవంగా వీరిని ఎన్నుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి , మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మా రెడ్డి , హాజరై నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జాము రవి, కొల్తూర్ మోర్సుబాయి శశిరేఖలు తమ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి కి మరియు రాగిడి లక్ష్మా రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నమ్మకాన్ని నిలబెట్టేలా అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.పార్టీ శ్రేణులు ఈ విజయాన్ని ఘనంగా జరుపుకున్నాయి.

# కొత్తగూడెం స్ఫూర్తితో గుట్టలో ఎర్రజెండాను ఎగురవేయడం ఖాయం.

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**
రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను బట్టి ప్రజలు సిపిఐ ని కోరుకుంటున్నారని దానికి నిదర్శనం కొత్తగూడెం కార్పొరేషన్ లో ఏ పార్టీలతో పొత్తు లేకుండా సిపిఐ ఒంటరిగా పోరాటం చేసి 60 సీట్ల గాను 23 సీట్లు గెలుచుకొని అతిపెద్ద పార్టీగా ఏర్పడిందని దాన్ని గుర్తించి అటు కాంగ్రెస్ పార్టీ, ఇటు బి ఆర్ ఎస్ పార్టీ కొత్తగూడెంలో మేయర్ ఎన్నికలకు సిపిఐ కి సంపూర్ణ మద్దతును తెలియజేసిందని ఈ గెలుపు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి కమ్యూనిస్టులకు స్ఫూర్తిదాయకమైనదని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ విజయం సాధించినందుకు జగద్గిరిగుట్ట కార్యాలయం వద్ద స్వీట్లు పంచుకొని విజయోత్సవ సంబరాలను నిర్వహించడం జరిగింది, ప్రత్యర్థి పార్టీలు ముఖ్యంగా కాంగ్రెస్,టీఆర్ఎస్, బిజెపి పార్టీలు ఓటర్లకు లక్షలాది రూపాలను పంచినప్పటికీ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలతోనే సిపిఐ పార్టీ ఉన్నందువల్ల ప్రజలు డబ్బుకు కులానికి మతానికి లొంగకుండా సిపిఐ పార్టీకి ఓటు వేసి గెలిపించారని అన్నారు. జగద్గిరిగుట్ట లో కూడా సిపిఐ ప్రజల నాలుకలో నిత్యం ఉంటూ అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాడి విజయం సాధించిందన, ఇవాళ జగద్గిరిగుట్టలో బస్తీ దావఖానా, రోడ్డు వెడల్పు, ప్రభుత్వ వైద్యశాల లాంటివి ఏర్పాటు కోసం పోరాటం చేసి విజయం సాధించిందని అదేవిధంగా పరికిచెరువు పరిరక్షణ కొరకు, లక్ష్మీ వెంకటేశ్వర స్వామి భూముల పరిరక్షణ కొరకు, బస్ డిపో ఏర్పాటు కొరకు సిపిఐ పోరాటాలను నిర్వహిస్తున్నదని అందుకే రానున్న ఎన్నికల్లో జగద్గిరిగుట్ట ప్రజలు కూడా సిపిఐ ని గెలిపిస్తారని అన్నారు. సిపిఐ పార్టీని గెలిపించడానికి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పని చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి ఏఐవైఎఫ్ కార్యదర్శి వెంకటేష్ ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు సిపిఐ నాయకులు సదానంద్, కే వెంకటేష్, ఏం సహదేవరెడ్డి, ఏ కృష్ణ, నాగేష్ చారి, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ చారి, సామిల్,రవి, జానకి రామ్, ఇమామ్, నారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నా చిరకాల మిత్రుడు గెలిచాడు.

**- సజ్జాద్ ఖాన్ 21 సంవత్సరాల నా స్నేహం నా మిత్రుడి**

**- గెలుపు కోసం అందరము కలసికట్టుగా కష్టపడ్డాము**

**చాలా సంతోషంగా ఉంది.**

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ఫిబ్రవరి 16**

ప్రమాణ స్వీకారం అనంతరం రవీందర్ నాయక్ మిత్రుడు... సజ్జాద్ ఖాన్ మాట్లాడుతూ33వ వార్డు అభివృద్ధికి రవీందర్ నాయక్ నా మిత్రుడు ప్రజల సేవ చేయడానికి ఎంతో కాలంగా వేచి చూస్తున్నాడని సమయం ఇప్పుడు వచ్చింది వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తాడని తనది కష్టపడే మనస్తత్వం అందరిని కలుపుకొని పోయే నాయకుడు అని సజ్జాద్ ఖాన్ తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) మరియు తెలంగాణ ఇండస్ట్రియల్



ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, నిర్మల జగ్గారెడ్డి ఆశీస్సులతో వార్డును అభివృద్ధి చేయడానికి నా మిత్రుడు ఎప్పుడు ముందుంటాడని ఆయనకు తోడుగా మేమందరము కలిసి అభివృద్ధిలో సహకరిస్తామని సజ్జాద్ ఖాన్ తెలిపారు. అనంతరం భారీ ఊరేగింపుతో మున్సిపల్ ఆఫీసు నుండి 33వ వార్డు వరకు భారీ ర్యాలీతో భాజ భజంత్రీలతో బయలుదేరి వెళ్లారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్లంపేట్ మున్సిపల్ చైర్ పర్సన్ గా శ్రీదేవి




**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.**
ఎల్లంపేట్ మున్సిపాలిటీలో 24 వార్డులకు బీఆర్ఎస్ 12, కాంగ్రెస్ 8, బీజేపీ 4 సీట్లు గెలుచుకుంది. ఇక్కడ ఛైర్ పర్సన్ పదవికి ఎస్టీ మహిళ రిజర్వ్ అయ్యింది. ఛైర్ పర్సన్ పదవికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 13 ఏ పార్టీకి రాకపోవడంతో చైర్ పర్సన్ ఎన్నికలో ఉత్కంఠ రేపింది. అయితే ఛైర్ పర్సన్ ఎన్నికల్లో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కి ఉన్న ఎక్స్-అఫీషియో ఓటు హక్కును వినియోగించారు. బీజేపీ సభ్యులు బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించడంతో బీఆర్ఎస్ కు అవసరమైన మెజార్టీ లభించింది. దీంతో ఎల్లంపేట్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. బీఆర్ఎస్ తరఫున 8వ వార్డు సభ్యురాలిగా గెలుపొందిన లావుడియా శ్రీదేవి రమేష్ నాయక్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా బీజేపీ నుండి 12వ వార్డు సభ్యురాలుగా గెలుపొందిన మేకల రజిత దేవేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ పదవికి మేకల రజిత పేరును 17వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ నరసింహ ప్రతిపాదించగా, 7వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ బిందెల కుమార్ మద్దతు తెలిపారు. ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు. చైర్మన్ పదవికి బీఆర్ఎస్ అభ్యర్థి లావుడియా శ్రీదేవి పేరును 21వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ చిన్నోల భాస్కర్ ప్రతిపాదించగా, 22వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ సద్ది నిశిత మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరఫున 4వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ శాంతిని 13వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ ముత్యాలు గౌడ్ పేరును 15వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ వేణుగోపాల్ ప్రతిపాదించి మద్దతు ఇచ్చారు. ఓటింగ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీదేవికి 17 మంది మద్దతు లభించగా, కాంగ్రెస్ శాంతికి 8 మంది మద్దతు లభించింది. ఇక ఎంపీ ఈటల రాజేందర్ ఎక్స్-అఫీషియో ఓటుకు అప్లై చేసినప్పటికీ సమావేశానికి హాజరు కాలేకపోవడంతో ఆయన ఓటు నమోదు కాలేదు. మొత్తం ఎక్స్-అఫీషియో ఓట్లు కలుపుకొని 26 మంది సభ్యులు ఉండగా, సమావేశానికి 25 మంది హాజరయ్యారు.

# మెదక్ మున్సిపల్ పీఠం కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ

**ఎక్స్ అఫీషియో ఓటుతో చైర్మన్ పదవి దక్కించుకున్న కాంగ్రెస్**





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)** సోమవారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు జరిగాయి చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న 14 మంది కౌన్సిలర్లతో పాటు బీఎస్పీ 1, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఎక్స్ అఫీషియో ఓటుతో చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకుంది .ముందుగా 32 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేపట్టారు తర్వాత నిర్వహించిన చైర్మన్ ఎన్నికలకు 24వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కానుగు రాధిక మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా 20వ వార్డు కౌన్సిలర్ మన్సూర్ ప్రతిపాదించారు. వారి ప్రతి పాదనను 19వ వార్డు కౌన్సిలర్ గంట సంపత్ బలపరిచారు .కాంగ్రెస్ పార్టీ తరఫున 14 మంది కౌన్సిలర్లు ఒక బీఎస్పీ కౌన్సిలర్ ఎక్స్ అఫీషియో సభ్యుడు ఎమ్మెల్యే రోహిత్ రావు చేతులెత్తి బలపరిచారు. బిజెపి సభ్యులు ఎన్నిక సమయంలో లేకపోవడంతో 30 మంది సభ్యులలో ఎమ్మెల్యే ఓటుతో కలిపి 16 ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థికి రావడంతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందినట్టుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు .బిఆర్ఎస్ పార్టీ తరఫున మూడో వార్డు కౌన్సిలర్ కొట్టాల లలితను ఆ పార్టీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు ప్రతిపాదించారు. బట్టి ఉదయకుమార్ బలపరిచారు వారికి సరిపోయిన అన్నిఓట్లు లేకపోవడంతో ముందుగా 16 ఓట్లు వచ్చిన కానుగు రాధికను మున్సిపల్ చైర్మన్గా ఎన్నికైనట్లుగా అధికారులు ప్రకటించారు. అనంతరం బి ఆర్ఎస్ కౌన్సిలర్లు సమావేశ మందిరం నుండి బయటకు వెళ్లిపోయారు. కోరం ఉన్నందున వైస్ చైర్మన్ ఎన్నికను ఎన్నికల అధికారులు చేపట్టారు వైస్ చైర్మన్ అభ్యర్థిగా దొంతి నరేష్ గౌడ్ ను అరుణార్థి వెంకటరమణ ప్రతిపాదించారు. తోడుపునూరి శివరామకృష్ణ బలపరిచారు దీంతో వైస్ చైర్మన్ గా దొంతి నరేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .నూతనంగా ఎన్నికైన చైర్మన్ కానుగురాధిక దొంతి నరేష్ గౌడ్ లను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఘనంగా సత్కరించారు.రాబోయే రోజుల్లో అనేక అభివృద్ధిని చేసి చూపుతామని ఆయన తెలిపారు.

## మహిళా సాధికారతకు ప్రాధాన్యం : వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి




**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** వైస్ చైర్మన్‌గా ఎన్నికైన చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, పట్టణ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పట్టణాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెంచేలా, మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. పట్టణంలోని ప్రతి గల్లీలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఆదర్శ పట్టణం దిశగా ముందడుగుపరిశ్రమలు మరియు వ్యవసాయం మేళవించిన పటాన్చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల మున్సిపాలిటీకి ఈ నూతన పాలకవర్గం దిశానిర్దేశం చేయనుంది. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల నేతృత్వంలో పట్టణం మరింత పురోగతి సాధించి, రాష్ట్రంలోనే ఒక ఆదర్శ మున్సిపాలిటీగా నిలవాలని స్థానిక ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. మొదటి పాలకవర్గంగా వీరు వేసే అడుగులు గుమ్మడిదల భవిష్యత్తుకు ఎంతో కీలకం కానున్నాయి.

# కీసర పల్లవి ఇంటర్ నేషనల్ స్కూల్ నుండి బ్యాంకాక్ యూనిటైడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నా నాగారం సింహా తేజ....

**- సంతోషం లో ప్రహ్లాద్ దంపతులు.....**

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కీసర మండలం సత్యనారాయణ కాలనీ ప్రహ్లాద్ దంపతుల కుమారుడు సింహా తేజ బ్యాంకాక్‌లో జరిగిన( ఖచీ ) యు ఎన్ సమావేశంలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న యువ మార్పు సృష్టికర్త కీసరలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో 9వ తరగతి విద్యార్థి మాస్టర్ సింహా తేజ, ఫిబ్రవరి 11 మరియు 12, 2026 తేదీల్లో థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లోని యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన గ్లోబల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎడ్యుకేషన్ ఫర్ ఎ సస్టైనబుల్ ఫ్యూచర్‌లో విద్యార్థి సంఘానికి గర్వంగా ప్రాతినిధ్యం వహించారు. ప్రతిష్టాత్మక సమావేశం ప్రపంచ విద్యావేత్తలు, పరిశోధకులు, విశ్వవిద్యాలయ నాయకులు, యువ ప్రతినిధులు మరియు విధాన రూపకర్తలను కలిసి స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా విద్య యొక్క భవిష్యత్తును తిరిగి ఊహించుకునేలా చేసింది. ఈ వేదిక ఆవిష్కరణ, సమానత్వం మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న అభ్యాస వ్యవస్థలపై అర్థవంతమైన చర్చలను ప్రోత్సహించింది. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల మంత్రులు మరియు రాయబారులతో ప్రపంచ వేదికను పంచుకోవడం మాస్టర్ సింహా తేజకు నిజంగా గర్వకారణమైన మరియు విశేషమైన క్షణం.








విద్యా పరివర్తనను రూపొందించడంలో పెరుగుతున్న యువత స్వరాన్ని సింహా తేజ పాల్గొనడం తన ప్రతిభ ను ప్రతిబింబిస్తుంది. ఈ అనుభవం ఒక అద్భుతమైన అభ్యాస అవకాశం, ఇది అతని భవిష్యత్ విద్యా ప్రయాణాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుంది మరియు సుసంపన్నం చేస్తుంది. కీసరలోని ప్రౌడ్ పేరెంట్స్ మరియు పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, మాస్టర్ సింహా తేజ ఈ అద్భుతమైన విజయాన్ని అభినందిస్తూ, విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఆలోచించి, స్థిరమైన భవిష్యత్తు కోసం బాధ్యతాయుతంగా వ్యవహరించమని ప్రోత్సహిస్తూనే ఉంది. బ్యాంకక్ లో జరిగినా సస్టైన్బుల్ డెవలుపెంట్ గోల్స్ కో ఆర్డినేటర్ పల్లవి ఇంటర్ నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ అన్నపూర్ణ చింతలూరి నేతృత్వం లో విజయవంతంగా జరిగింది. మరియు ఈ కార్యక్రమం లో శ్రీలత చన్నప్రగడ ,సింహ తేజ, మరియు రిహా గాంధీ.పాల్గొన్నారు.. ఈ నేషనల్ యునైటెడ్ కాన్ఫరెన్స్ సస్నెటైబుల్ డెవలప్ మెంట్ గోల్స్ లో మన కీసర పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ నుండి మన నాగారం వాస్తవ్యులు ప్రహ్లాద్ దంపతుల కుమారుడు సింహా తేజ పాల్గొనాడం విశేషం. ఈ సందర్భంగా నాగారం డివిజన్ పలువురు వక్తలుహర్షం వ్యక్తం చేశారు. సింహ తేజను పలువురు ప్రముఖులు దీవించి, మరింతా ఉన్నత స్థాయి కి చేరాలని ఆకాక్షించి శుభాకాంక్షలు తెలిపారు.


## లోకకళ్యాణార్థమై శివపార్వతుల కళ్యాణం



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలోని భవాని శంకర దేవాలయం లో మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి లోకకళ్యాణార్థమై శివపార్వతుల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ పురోహితులు శంకర్ శర్మ, అనంతరామ శర్మల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు.మధ్యరాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలమున ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దేవాలయం ఆవరణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, శివపార్వతుల కళ్యాణం నిర్వహించడం ద్వారా గ్రామానికి శాంతి, సౌభాగ్యం, సస్యశ్యామలం కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు.దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి, పడమటి లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, రమణారెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, రవీందర్, భక్తులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల మున్సిపాలిటీ తొలి చైర్మన్‌గా కుమార్ గౌడ్ ఎన్నిక.



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: ఫిబ్రవరి 16:**
గుమ్మడిదల పురపాలక చరిత్రలో నూతన అధ్యాయం మొదలైంది. సోమవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా, గుమ్మడిదల మున్సిపాలిటీ తొలి చైర్మన్‌గా చిన్న పాపని కుమార్ గౌడ్ ఘన విజయం సాధించి ఎన్నికయ్యారు. అదేవిధంగా, మున్సిపాలిటీ తొలి వైస్ చైర్మన్‌గా చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ చారిత్రాత్మక ఘట్టం స్థానిక ప్రజల్లో మరియు రాజకీయ వర్గాల్లో అమితమైన ఉత్సాహాన్ని నింపింది.మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎన్నికల అధికారులు ఈ ప్రక్రియను పూర్తి చేశారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు పార్టీలకతీతంగా నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఒకప్పుడు గ్రామ పంచాయతీగా ఉన్న గుమ్మడిదల, నేడు మున్సిపాలిటీగా రూపాంతరం చెంది తన తొలి పాలకవర్గాన్ని ఎన్నుకోవడం పట్టణ అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది.పారదర్శక పాలనే నా లక్ష్యం: చైర్మన్ కుమార్ గౌడ్"ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పారదర్శకమైన పాలన అందిస్తాను. గుమ్మడిదల మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా ప్రధాన కర్తవ్యం." అని చైర్మన్ చిన్న పాపని కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం పేర్కొన్నారు.పట్టణ అభివృద్ధి కోసం ఆయన తన ప్రణాళికను వివరించారు. ముఖ్యంగా మౌలిక వసతుల మెరుగుదల, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, అంతర్గత రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. తాగునీటి సరఫరాను క్రమబద్ధీకరించడం మరియు 'స్వచ్ఛ గుమ్మడిదల' పేరుతో స్వచ్ఛత కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

# కేసీఆర్, కేటీఆర్‌లను సీఎం రేవంత్ ఎందుకు కాపాడుతున్నారో అర్థమైంది

**నిజామాబాద్, ఫిబ్రవరి 16:** నిజామాబాద్ నగర మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకోవడంతో స్థానిక ఎంపీ, బీజేపీ సీనియర్ నేత ధర్మపురి అర్వింద్ సోమవారం స్పందించారు. మూడు ఓట్ల తేడాతో మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను కాంగ్రెస్ పార్టీ గెల్చుకుందన్నారు. బీజేపీని ఓడించేందుకు బీఅర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఒకటయ్యాయని మండిపడ్డారు కాళేశ్వరం, ఈ కార్ రేసింగ్ తదితర కేసుల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేతలు కేసీఆర్, కేటీఆర్‌లను సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారో ఈ రోజు అర్థమైందమన్నారు. ఇందూరులో బీజేపీని ఓడించడానికి అనైతిక పొత్తుకు శ్రీకారం చుట్టారంటూ వారిపై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ నిప్పులు చెరిగారు. బీజేపీ ఓటమిలో కాంగ్రెస్ రంగు పూసుకుని తిరిగే పోలీసుల హస్తం కూడా ఉందని ఈ సందర్భంగా ఆరోపించారు. ఈ ఐదేళ్ల పదవి పూర్తయ్యే లోపు ఈ ఫలితాన్ని రివర్స్ చేసి చూపిస్తామని ఆయన శపథం చేశారు. అయితే ఈ మున్సిపల్ ఎన్నికల్లో నైతిక విజయం తమదేనని ప్రకటించారు. ఈ టర్మ్ అయ్యేలోపు కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకుంటుందని ఎంపీ అర్వింద్ స్పష్టం చేశారు.అసలు ఏం జరిగిందంటే..? ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నిజామా బాద్ నగర పాలక సంస్థలో బీజేపీ 28 సీట్లు కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ 17, ఎంఐఎం 14, బీఆర్ఎస్ పార్టీ 1 గెలుచుకున్నాయి. నగర మేయర్ పీఠం దక్కాలంటే.. మ్యాజిక్ ఫిగర్ 31 రావాల్సి ఉంటుంది. అంటే.. మ్యాజిక్ ఫిగర్‌కు మూడు అడుగుల దూరంలో బీజేపీ నిలిచిపోయింది. అలాంటి వేళ అధికార కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ఎంఐఎంను తమ దారికి తెచ్చుకున్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఒక అభ్యర్థి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దాంతో నిజామాబాద్ మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడింది. దాంతో నగర మేయర్‌గా ఉమారాణి పేరును ఖరారు చేశారు.



# జిన్నారం మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఏకగ్రీవ ఎన్నిక





**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**
జిన్నారం పురపాలక సంఘంలో రాజకీయ అనిశ్చితికి తెరపడుతూ నూతన పాలకవర్గం కొలువుదీరింది. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో జిన్నారం మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. ఎన్నికల ప్రక్రియ అంతా అధికారుల పర్యవేక్షణలో పారదర్శకంగా సాగగా, ప్రధాన పదవులకు పోటీ లేకుండా ఏకగ్రీవంగా అభ్యర్థులు ఎన్నిక కావడం విశేషం.యాట జనార్దన్ ఏకగ్రీవ ఎన్నికఅధికృత అధికారి అఖిలేష్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కీలక సమావేశానికి మున్సిపాలిటీలోని వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. తొలుత మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా ఎన్నికైన 20 మంది వార్డు సభ్యులతో అధికారులు పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన చైర్మన్ ఎన్నికలో యాట జనార్దన్ పేరును సభ్యులు ప్రతిపాదించారు. సమావేశానికి హాజరైన 14 మంది సభ్యులు ఈ ప్రతిపాదనకు పూర్తి మద్దతు తెలపడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు అధికారికంగా ప్రకటించారు.వైస్ చైర్మన్‌గా వంగేటి ప్రతాపరెడ్డిఅదేవిధంగా వైస్ చైర్మన్ పదవికి జరిగిన ఎన్నికలో వంగేటి ప్రతాపరెడ్డి పేరును ప్రతిపాదించగా, సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికలు ముగియడంతో మున్సిపల్ కార్యాలయం వెలుపల మద్దతుదారులు, కార్యకర్తలు భారీ ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు పూలమాలలు వేసి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.అభివృద్ధియే ధ్యేయంగా కలిసి పనిచేస్తాంపదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ యాట జనార్దన్ మాట్లాడుతూ.. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పట్టణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. "మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారం, అంతర్గత రహదారుల నిర్మాణం, పారిశుధ్యం మరియు వీధి దీపాల వంటి మౌలిక వసతుల మెరుగుదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తాం. అందరి సహకారంతో జిన్నారాన్ని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ వంగేటి ప్రతాపరెడ్డి కూడా పట్టణ పురోగతిలో చైర్మన్‌కు పూర్తి అండగా ఉంటామని పేర్కొన్నారు.ఈ ఎన్నికల ఘట్టంతో జిన్నారం మున్సిపాలిటీలో కొత్త రాజకీయ అధ్యాయం మొదలైంది. పరిశ్రమల ప్రాంతమైన పటాన్చెరు సమీపంలో ఉన్న ఈ మున్సిపాలిటీకి నూతన నాయకత్వం రావడంతో అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వివిధ పార్టీల నాయకులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జగిత్యాలలో వీడిన చిక్కుముడి కామారెడ్డిలో బిగ్ ట్విస్ట్

**జగిత్యాల, ఫిబ్రవరి 16:** తాజా.. మాజీ ఎమ్మెల్యేల మధ్య అధిపత్య పోరు నెలకొన్న వేళ.. జగిత్యాల మున్సిపాలిటీ పీఠంపై సస్పెన్స్ వీడింది. జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠం ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ వర్గానికే పార్టీ అధిష్ఠానం కేటాయించింది. దాంతో మున్సిపల్ చైర్మన్‌గా ఆయన వర్గానికి చెందిన సమిండ్ల వాణిని ఎంపిక చేశారు. అలాగే వైస్ చైర్మన్ పదవి మాజీమంత్రి జీవన్ రెడ్డి వర్గానికి కేటాయించింది. దీంతో వైస్ చైర్మన్ పదవికి పర్వీన్‌ను ఎన్నుకున్నారు.మరోవైపు జెడ్పీ, మార్కెట్ కమిటీ పదవును జీవన్‌రెడ్డి వర్గానికి కేటాయిస్తామని అధిష్ఠానం హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే, ఈ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తాము సైతం కష్ట పడ్డామంటూ జీవన్‌రెడ్డితోపాటు ఆయన వర్గం అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లింది. ఈ మేరకు జీవన్ రెడ్డి వర్గానికి వైస్ చైర్మన్ పదవిని కేటాయించారు. దీంతో ఇరువర్గాలు ప్రస్తుతానికి శాంతించినట్లు ఒక చర్చ సాగుతోంది.కామారెడ్డిలో బిగ్ ట్విస్ట్..కామారెడ్డి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికల్లో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి గెలిచిన ఇప్ప ఉమారాణిని చైర్ పర్సన్ పీఠం వరించింది. ఈ మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఇప్ప ఉమారాణి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చేది లేదంటూ కామారెడ్డిలోని బీఆర్ఎస్ పార్టీ నేతలు తేల్చి చెప్పారు.దాతో తాజాగా పార్టీలో చేరిన ఇప్ప ఉమారాణి పేరును కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించింది. మరోవైపు వైస్ చైర్మన్ స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీ నేతలు కోరారు. హఫీజ్, కాసర్ల గోదావరిలో ఒకరికి ఈ వైస్ చైర్మన్ పదవి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది.





# రాష్ట్రంలో అరాచక పాలన : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

**సూర్యాపేట, ఫిబ్రవరి 16 :** రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో విచిత్రమైన పాలన నడుస్తోందని, అడుగడుగునా అరాచకాలు, దాడులు జరుగుతున్నాయన్నారు. బీజేపీ పార్టీ కేసీఆర్ ను చూసి భయపడుతుందని, అందుకే రేవంత్ రెడ్డితో చేతులు కలిపిందని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్‌పై కాళేశ్వరం, ఈ కార్ రేస్ విషయంలో పెట్టిన కేసులన్నీ పనికిమాలిన కేసులేన్నారు. ఇక రాష్ట్రంలో ఎన్నికల సంఘం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నదని, ఎన్నికల సంఘం కాంగ్రెస్‌కు బీ టీమ్‌లా వ్యవహరిస్తోందని ఆరోపించారు.మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికైనా నేడు సైతం చాలా చోట్ల బీఆర్ఎస్ కౌన్సిలర్లపై దాడులు, కిడ్నాప్‌లు జరిగాయన్నారు. కాంగ్రెస్ బీజేపీ తోడు దొంగలు. ఈ రెండు పార్టీలు చేతులు కలిపాయి. ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో చాలాచోట్ల పొత్తులు పెట్టుకున్నయ్. బీజేపీ, కాంగ్రెస్ కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నయని దుయ్యబట్టారు. కేసీఆర్‌పై కుట్రలు చేస్తున్నా, ఎన్ని దాడులు చేసినా, ఎన్ని కేసులు పెట్టినా తమ కార్యకర్తలు వీరోచితంగా పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే అన్ని రోజులు బీఆర్ఎస్ పార్టీవేనని, రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. అది ఇప్పటికే ప్రజలు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తిరుమలగిరి మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగురవేశాం, సగానికి పైగా పంచాయతీలను గెల్చుకున్నట్లు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ మాట్లాడుతూ.. తుంగతుర్తి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగిరిందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తిరుమలగిరి మున్సిపాలిటీలో రూ.33 కోట్లు అభివృద్ధి నిధులు సాంక్షన్ చేపిస్తే వాటిని అన్నింటినీ ఆపి వేశారన్నారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే సామేల్ తో నియోజకవర్గంలో దందాలు, దోపిడీలు, దాడులు ఎక్కువ అయినట్లు తెలిపారు. గతంలో ఎప్పుడు ఎలాంటి దౌర్జన్యాన్ని చూడలేదన్నారు. దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. అయినా తామెవరికీ భయపడమని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ పోరాటం చేసినోళ్లం, ఈ కాంగ్రెస్ దొంగలకు భయపడే ప్రసక్తే లేదని, వచ్చే ఎన్నికల్లో తుంగతుర్తిలో గెలిచి చూపిస్తామని, తెలంగాణకు కేసీఆర్ మాత్రమే శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు.




# సన్న వడ్లకు బోనస్ బకాయిలు రూ.514.36 కోట్లు విడుదల - మీ ఖాతాలో డబ్బులు పడ్డాయో లేదో చెక్ చేసుకోండి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీపి కబురు అందించింది. గత ఖరీఫ్ సీజన్ సంబంధించి పెండింగ్ వరి సన్న రకాల బోనస్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రంలో సన్న రకాల వరి పంట సాగు చేసిన అన్నదాతలకు క్వింటాల్ ధరపై 500 రూపాయల బోనస్ కోసం 514.36 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఈ మేరకు ఆర్థిక కేటాయింపులు చేసినట్లు పౌరసర ఫరాల శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ కీలకమైన పంపిణీ రాష్ట్రవ్యాప్తంగా 2025-26 ఖరీఫ్ సీజన్?లో సన్న రకాల వరి పంట సాగు చేసిన 2.17 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది.పంటల సాగును ప్రోత్సహించేందుకు : ఈ నిధుల విడుదలతో పాటు పౌరసరఫరాల సంస్థ వరి బోనస్ కోసం ఇప్పటికే 1939.58 కోట్ల రూపాయలు ప్రాసెస్ చేసి అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. అనూహ్య వాతావరణ మార్పుల నేపథ్యంలో నీటి వనరులు పుష్కలంగా ఉండటం, కీలక వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చే క్రమంలో పంట సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వరి ఒక క్వింటా ధరపై 500 రూపాయలు అదనపు బోనస్ ఇస్తుండటంతో సన్న రకాల సాగు గణనీయంగా పెరుగుతోంది .కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన "ఏ" గ్రేడు ధాన్యం క్వింటాల్ కనీస మద్దతు ధర 2,389 రూపాయలు కంటే బోనస్ 500 రూపాయలు అదనం. ఈ పెండింగ్ బకాయిలు చెల్లించడం వల్ల రైతులకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానం మేరకు రైతుల కృషికి తగిన ప్రతిఫలం ఇవ్వడం ద్వారా ప్రభుత్వం అంకితభావం మరింత బలపడుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు.



## ఎన్నిక వాయిదా వేయడం దుర్మార్గం : ఎర్రబెల్లి దయాకర్ రావు



**మహబూబాబాద్ జిల్లా:** తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడిన నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికను వాయిదా వేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన విమర్శించారు..ఏబీఎన్‌తో మాట్లాడుతూ.. అన్ని ఏర్పాట్లు పూర్తయ్యి, పరిస్థితులు సజావుగా ఉన్నప్పటికీ ఎన్నికను వాయిదా వేయడం దుర్మార్గమని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రజల తీర్పును గౌరవించకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ వైఖరిపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌ను సంప్రదించేందుకు ఫోన్ చేసినా స్పందించలేదని ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. తొర్రూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా నేపథ్యంలో జిల్లా రాజకీయాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## ఈ మున్సిపాలిటీలో దంపతులదే ఆధిపత్యం



**నిర్మల్:** నిర్మల్ మున్సిపాలిటీలో చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ పదవులు భార్యాభర్తలకే దక్కడం విశేషంగా మారింది. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అప్పాల కావ్య ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, వైస్ చైర్మన్‌గా ఆమె భర్త అప్పాల గణేష్ చక్రవర్తి కూడా కాంగ్రెస్ నుంచి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో జరిగిన ఈ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. అభ్యర్థుల ఎంపికలో ఎలాంటి పోటీ లేకుండా ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోవడం గమనార్హం. దీంతో నిర్మల్ మున్సిపాలిటీలో కొత్త నాయకత్వంపై ఆసక్తి నెలకొంది.అశ్వారావుపేట మున్సిపాలిటీలో..ఇదిలా ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. చైర్‌పర్సన్‌గా శశికళ ఎన్నిక కాగా, వైస్ చైర్మన్‌గా ఆమె భర్త రమేష్ ఎన్నికయ్యారు. భార్యాభర్తలే మున్సిపల్ పీఠాలను అధిష్టించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# బీఆర్ఎస్ తటస్థం బీజేపీదే కరీంనగర్ మేయర్ పీఠం

**కరీంనగర్, ఫిబ్రవరి 16:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. బీజేపీ అభ్యర్థి కొలగాని శ్రీనివాస్ మేయర్‌గా, సునీల్‌రావు డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ ఎటువైపు మొగ్గుచూపకుండా తటస్థంగా ఉండటంతో, బీజేపీ అభ్యర్థి 34 ఓట్లతో విజయం సాధించారు. దీంతో మొదటి సారి కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ దక్కించుకుంది.కాగా.. ఇటీవలి మున్సిప ల్ ఎన్నికల ఫలితాల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 66 డివిజన్లు ఉండగా.. బీజేపీ 30 స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్ 14 స్థానాలు, బీఆర్ఎస్ 9 స్థానాలు, స్వతంత్రులు 8 స్థానాలు, ఎంఐఎం 3 సీట్లు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రెండు స్థానాల్లో విజయం సాధించాయి. ఇక్కడ ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ లభించకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. ఈ ఫలితాలతో హంగ్ నెలకొన్నప్పటికీ.. స్వంతంత్రులు, ఇతరుల అభ్యర్థులతో బీజేపీ మేయర్ పదవిని దక్కించుకుంది.



## తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా బీఆర్ఎస్ శ్రేణుల నిరసన..!

**తొర్రూరు :** తొర్రూరులో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదాపడింది. దీనిపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. బీఆర్ఎస్ అవసరమైన మెజారిటీ ఉన్నా చైర్మన్ ఎన్నికను ఎందుకు వాయిదా వేశారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. చైర్మన్ ఎన్నిక వాయిదా పడటంతో బీఆర్ఎస్ కౌన్సిలర్‌నలు ప్రత్యేక క్యాంప్‌కు తరలించారు. రేపు తొర్రూరు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరిగే అవకాశం ఉంది.తొర్రూరు మున్సిపాలిటీలో మొత్తం 16 వార్డులకుగానూ బీఆర్ఎస్ పార్టీ 9 వార్డులనూ, కాంగ్రెస్ పార్టీ 7 వార్డులను గెలుచుకుంది. వాస్తవానికి ఎవరికి 9 వార్డులు ఉంటే వారికే చైర్మన్ పదవి దక్కాలి. ఆ ప్రకారం బీఆర్ఎస్ పార్టీదే చైర్మన్ పీఠం. కానీ కాంగ్రెస్ ఎంపీ కడియం కావ్య, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎక్స్ అఫిషియో సభ్యులుగా పేర్లు నమోదు చేసుకోవడంతో కాంగ్రెస్ బలం కూడా 9కి పెరిగింది. దాంతో డ్రా ద్వారా చైర్మన్‌ను, వైస్ చైర్మన్‌ను ఎన్నుకునే పరిస్థితి ఏర్పడింది.అయితే.. కడియం కావ్య గతంలో వరంగల్ కార్పొరేషన్‌లో కూడా ఎక్స్ అఫిషియో మెంబర్ తన పేరును నమోదు చేసుకున్నారు. ఇప్పుడు తొర్రూరులో కూడా ఎక్స్ అఫిషియో మెంబర్‌గా పేరు నమోదు చేసుకోవడంపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. వరంగల్ కార్పొరేషన్‌లో ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా ఉన్న ఆమె ఇప్పటికిప్పుడు తొర్రూరులో ఎక్స్ అఫిషియో మెంబర్‌గా పేరును ఎలా నమోదు చేసుకుంటారని ప్రశ్నిస్తున్నారు.దీనిపై బీఆర్ఎస్ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు తొర్రూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నికను వాయిదా వేశారు. అయితే కడియం కావ్యకు తొర్రూరులో ఓటు హక్కు ఉండదని, అప్పుడు బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉన్నట్టేనని, అలాంటప్పుడు చైర్మన్ ఎన్నికను వాయిదా వేయాల్సిన అవసరం ఏమొచ్చిందని బీఆర్ఎస్ శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్నాయి.



# చెన్నై పద్మది గొప్ప మనసు రాష్ట్రపతి దగ్గరకు తీసుకెళ్తా: టీడీపీ ఎంపీ



చెన్నైకు చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు పద్మను రాష్ట్రపతి దగ్గరకు తీసుకెళతానన్నారు టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు . తమిళనాడు రాజధాని చెన్నైలో పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న పద్మకు గత నెలలో రూ.45 లక్షల విలువ చేసే బంగారం ఉన్న బ్యాగు దొరికింది. ఆమె బంగారాన్ని చూసి షాకయ్యారు.. వెంటనే నిజాయితీగా ఆ బ్యాగును తీసుకెళ్లి పోలీసులకు అప్పగించింది.. ఆ తర్వాత యజమానికి అప్పగించారు. పద్మ నిజాయితీని అందరూ మెచ్చుకున్నారు. పద్మను సీఎం స్టాలిన్, చెన్నై మేయర్, నటుడు రజినీకాంత్ ఘనంగా సత్కరించిన సంగతి తెలిసిందే.తాజాగా ఈ ఘటనపై విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు స్పందించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. పద్మకు జాతీయస్థాయిలో గుర్తింపు ఇవ్వాలని రాష్ట్రపతిని కోరారు. ఆమె నిజాయితీకి కేంద్రం ఏదైనా ప్రత్యేక అవార్డుకు సిఫార్స్ చేయాలని కోరారు. అంతేకాదు తాను పద్మను త్వరలోనే రాష్ట్రపతి దగ్గరకు తీసుకెళతానని కూడా చెప్పారు. అంతేకాదు అప్పలనాయుడు ఇటీవల పద్మతో స్వయంగా వీడియో కాల్‌లో మాట్లాడారు. 'చెత్తలో దొరికిన సుమారు 20 సవర్ల బంగారం, కిలో వెండి నగలను క్షణం ఆలస్యం చేయకుండా పోలీసులకు అప్పగించిన శుభ్రత కార్మికుడు శ్రీ దురై గారి నిజాయితీ నిజంగా అభినందనీయం. సమాజంలో ఇంకా విలువలు, నీతి జీవిస్తున్నాయనే గొప్ప సందేశాన్ని ఆయన ఇచ్చారు. ఈ ప్రేరణాత్మక ఘటనపై వెంటనే గౌరవ ప్రధానమంత్రి గారికి లేఖ రాసి, శ్రీ దురై గారి నిజాయితీకి తగిన గుర్తింపు ఇవ్వాలని, అవసరమైతే వైద్య సహాయం మరియు ఆర్థిక పరమైన మద్దతు అందించాలని వినతిపత్రం పంపించాను. నిజాయితీగా పనిచేసే ప్రతి సాధారణ పౌరుడి వెనుక ప్రభుత్వం నిలబడాలి అనే నా నమ్మకం. శ్రీ దురై గారి వంటి వ్యక్తులు మన దేశ గర్వకారణం' అంటూ వీడియోను పోస్ట్ చేశారు.'కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే విజన్ డాక్యుమెంట్. రైతులకు అండగా వ్యవసాయం, సాగునీటి రంగాలకు పెద్దపీట వేసిందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల సంక్షేమానికి తగిన నిధులు కేటాయించింది. వసతులు, ఉపాధి రంగాల్లో స్పష్టమైన ప్రణాళికలతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించే బడ్జెట్ ఇదే' అని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రశంసించారు.

## యువత క్రీడల్లో రాణించేందుకు శాప్ లీగ్ గొప్ప వేదిక



**విజయవాడ, ఫిబ్రవరి16 :** యువత క్రీడల్లో రాణించేందుకు శాప్ లీగ్ గొప్ప వేదిక అని భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధూ వ్యాఖ్యానించారు. శాప్ లీగ్ మ్యాచ్‌లు ద్వారా యువతకు సువర్ణ అవకాశమని పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి శాప్ ఆధ్వర్యంలో లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. మొత్తం 14 క్రీడలతో లీగ్ మ్యాచ్‌లు నిర్వహించడనికి ప్లాన్ చేశారు. ఇందుకు సంబంధించిన ట్రోఫీని సోమవారం విజయవాడలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పీవీ సింధూ, కోనేరు హంపీ, శాప్ చైర్మన్ రవి నాయుడు, శాప్ ఎంపీ భరణి పాల్గొన్నారు. చిన్నారులతో చెస్ ఆడి సందడి చేశారు కోనేరు హంపి. ఈ సందర్భంగా పీవీ సింధూ మాట్లాడారు. శాప్ లీగ్ నిర్వహించడం వల్ల యువతలో క్రీడలపై ఆసక్తి పెరుగుతోందని తెలిపారు. స్పోర్ట్స్ అనేది ప్రతి వ్యక్తికి ముఖ్యమని చెప్పుకొచ్చారు. చాలామంది యువతి, యువకులకు శాప్ లీగ్ ఒక మంచి అవకాశమని వివరించారు. ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పీవీ సింధూ సూచించారు.శాప్ లాంచ్ విజయవాడలో జరగడం చాలా సంతోషంగా ఉంది: కోనేరు హంపీశాప్ లీగ్ కప్ లాంచ్ విజయవాడలో జరగడం చాలా సంతోషంగా ఉందని కోనేరు హంపీ పేర్కొన్నారు. సీఎం నారా చంద్రబాబు ప్రభుత్వంలో స్పోర్ట్స్‌కి మంచి ప్రాధాన్యత ఉందని చెప్పుకొచ్చారు. శాప్ చాలా మంచి కార్యక్రమన్ని రూపొందించిందని అన్నారు. క్రీడల్లో రాణించాలనే యువతి, యువకులకు శాప్ ఒక మంచి అవకాశమని కోనేరు హంపీ తెలిపారు.శాప్ మ్యాచ్‌ల కోసం ప్రత్యేక వెబ్‌సైటు:శాప్ ఎండీ భరణిశాప్ లీగ్ మ్యాచ్‌లు ఫిబ్రవరి నుంచి డిసెంబర్ వరకు జరుగుతాయని శాప్ ఎండీ భరణి వెల్లడించారు. శాప్ లీగ్ మ్యాచ్‌ల ద్వారా విద్యార్థులు స్కూల్ నుంచే క్రీడల్లో ప్రతిభ చూపే మంచి అవకాశమని చెప్పుకొచ్చారు. శాప్ మ్యాచ్‌ల ద్వారా విద్యార్థులు స్కూల్ నుంచి వారి క్రీడస్ఫూర్తిని ప్రారంభించి రాష్ట్ర స్థాయి వరకు వెళ్లే సువర్ణ అవకాశం ఉందని వివరించారు. శాప్ మ్యాచ్‌లకు సంబంధించి ప్రతి ఒక్కటి ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో ఉంచుతున్నామని తెలిపారు. శాప్ మ్యాచ్‌ల కోసం ప్రత్యేక వెబ్‌సైటు రూపొందించామని అన్నారు. ప్రతి జిల్లాలో ఆ జిల్లా క్రీడా శాఖ అధికారి ప్రర్యవేక్షణలో ఈ గేమ్స్ జరగనున్నాయని శాప్ ఎండీ భరణి పేర్కొన్నారు.

## ఏపీకి బిల్ గేట్స్ సీఎం చంద్రబాబు ట్వీట్



**అమరావతి, ఫిబ్రవరి 16:** గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ బిల్ గేట్స్ అమరావతికి చేరుకున్నారు. గన్నవరం విమానాశ్రయంలో, ఐటీ మంత్రి నారా లోకేశ్, పలువురు మంత్రులు.. ఆయన్ను ఘనంగా స్వాగతించారు. తర్వాత రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , ఇతర మంత్రులు బిల్ గేట్స్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ (ను బిల్ గేట్స్, ఆయన ప్రతినిధి బృందం సందర్శించింది.ఏపీకి బిల్ గేట్స్ రాక సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. బిల్ గేట్స్‌ను స్వాగిస్తూ సీఎం ట్వీట్ చేశారు. 'వెల్కమ్ బ్యాక్ మిస్టర్ బిల్ గేట్స్' అని సీఎం పేర్కొన్నారు. అలాగే చాూాఔవశ్రీఎశీఎవర్‌శీబ హ్యాష్‌ట్యాగ్‌తో ట్యాగ్ చేశారు సీఎం చంద్రబాబు. ఇక ఏపీకి బిల్ గేట్స్ రావడం ఇది మూడోసారి. మరోవైపు, సచివాలయానికి చేరుకున్న బిల్స్ గేట్స్, ఆయన ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి, మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు సమావేశమయ్యారు. రాష్ట్రంలో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను మరింత విస్తరించే అంశంపై సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది.


## శ్రీశైలం ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్సుకు తప్పిన పెను ప్రమాదం




**మార్కాపురం:** దోర్నాల--శ్రీశైలం ఘాట్ రోడ్డులో పెద్ద ప్రమాదం తప్పింది. చింతల సమీపంలో బ్రేక్ ఫెయిల్ కావడంతో ఆర్టీసీ బస్సు కొండను ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 62 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. అయితే అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పెద్ద ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఈ బస్సు శ్రీశైలం నుండి డోన్ వైపు వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ఘాట్ రోడ్డులో మలుపు వద్ద బ్రేకులు పనిచేయకపోవడంతో డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి బస్సును కొండ వైపు మళ్లించడం వల్ల పెద్ద ప్రమాదం తప్పినట్లు తెలుస్తోంది. గమనించిన స్థానికులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని ప్రయాణికులకు సహాయం చేశారు. అనంతరం అధికారులకు సమాచారం అందించారు.

# ఏపీ ప్రభుత్వంపై బిల్‌గేట్స్ ప్రశంసలు

**అమరావతి, ఫిబ్రవరి16 :** గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్ సోమవారం అమరావతిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వంపై బిల్‌గేట్స్ ప్రశంసలు కురిపించారు. 'నైస్, గుడ్, గ్రేట్ ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలంటూ గేట్స్ కొనియాడారు. గేట్స్‌పై ఉన్న గౌరవంతో మంత్రి నారా లోకేశ్‌తో సహా నలుగురు మంత్రులను సీఎం చంద్రబాబు గన్నవరం విమానాశ్రయానికి పంపించి స్వాగతం పలికారు. సచివాలయంలో మొదటి బ్లాకులో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బిల్‌గేట్స్‌కు ఆత్మీయ స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబును చూడగానే కారు దిగుతూనే 'హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ'.. అంటూ ముఖ్యమంత్రిని పలకరించారు గేట్స్. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో సహా ఇతర క్యాబినెట్ మంత్రులను బిల్‌గేట్స్‌కు సీఎం చంద్రబాబు పరిచయం చేశారు.బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ సందర్భంగా తన ఛాంబర్‌లోకి వచ్చిన బిల్‌గేట్స్‌కు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి నిలువెత్తు చిత్రపటాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు చూపించారు. శ్రీవారి ప్రాశస్త్యాన్ని, తిరుమల క్షేత్రం గొప్పదనాన్ని బిల్ గేట్స్‌కు వివరించారు సీఎం. గేట్స్ ఫౌండేషన్ బృందంతో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ అనంతరం ఆర్టీజీ సెంటర్‌కు గేట్స్‌ను తీసుకెళ్లారు ముఖ్యమంత్రి. తర్వాత ఆ విభాగం పనితీరును వివరించారు. పాలనా వ్యవహారాలు, విపత్తుల్లో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే విషయంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని ఏ విధంగా వినియోగించుకుంటున్నామనే అంశాన్ని ఉదాహరణలతో సహా వివరించారు ముఖ్యమంత్రి. గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో కుప్పంలో చేపట్టిన సంజీవని ప్రాజెక్టు ప్రోగ్రెస్‌ను ముఖ్యమంత్రి వివరించగా.. దట్స్ నైస్ అంటూ మెచ్చుకున్నారు బిల్ గేట్స్. ఆరోగ్య రంగంలో ఏఐ వినియోగంపై గ్రేట్ అంటూ గేట్స్ అభినందనలు తెలిపారు.డేటా లేక్, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను సులభతరం చేయడంపై బిల్ గేట్స్ హర్షం వ్యక్తం చేశారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు తక్కువ ధరకే అందించగలిగితే.. పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని బిల్ గేట్స్ అభిప్రాయపడ్డారు. అమరావతి రాజధాని ప్రణాళికలను.. బ్లూ-గ్రీన్ కాన్సెప్ట్‌ను, అత్యాధునిక పద్ధతుల్లో ఫ్యూచర్ సిటీగా నిర్మిస్తున్న విధానాన్ని తెలుసుకున్నారు. గ్రేట్‌వర్క్ అంటూ రాజధాని మాస్టర్ ప్లాన్‌ను మెచ్చుకున్నారాయన. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఎలాంటి ప్రణాళికలతో రాజధాని నిర్మిస్తున్నామనే విషయాన్ని వివరించారు సీఎం. రాజధాని ప్రాంతంలో మొత్తంగా గ్రీన్ ఎనర్జీనే వినియోగించే దిశగా.. ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు బిల్ గేట్స్‌కు చెప్పారు సీఎం. అనంతరం మంత్రులు, సెక్రటరీల సమావేశానికి గేట్స్‌ను తీసుకొచ్చారు సీఎం చంద్రబాబు. ప్రభుత్వ పాలసీలు, కార్యక్రమాలు, లక్ష్యాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌కు రావడానికి దారి తీసిన పరిస్థితులపై ఈ సమావేశంలో చర్చించారు. ముఖ్యమంత్రితో పాటు.. గేట్స్ కూడా నాటి ఢిల్లీ సమావేశం, సీఎం చంద్రబాబు ప్రతిపాదనలు, అమెరికా వెలుపల తొలి డెవలప్‌మెంట్ సెంటర్ హైదరాబాద్‌లో ఏర్పాటు కావడం గురించి సమావేశంలో ఉన్న మంత్రులు, సెక్రటరీలకు వివరించారు బిల్‌గేట్స్. చీడపీడలకు సంబంధించిన వివరాలు అందించే (ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సిస్టం) మొబైల్ యాప్ పనితీరును పరిశీలించారు బిల్‌గేట్స్. రైతు ఫోన్ ద్వారా ఈ యాప్‌ను ఉపయోగించి పంటకు వచ్చిన తెగులును గుర్తించడమే కాకుండా... డ్రోన్ ద్వారా మందుల పిచికారీ చేసే విధానాన్ని కూడా అడిగి తెలుసుకున్నారు బిల్‌గేట్స్. వ్యవసాయ క్షేత్రానికి వచ్చిన బిల్ గేట్స్‌కు.. రైతులు స్థానిక వంటకాలను రుచిచూపించారు.



# ఏపీ ప్రజల కల నెరవేరబోతోంది ఏప్రిల్ 1 నుంచి కొత్త రైల్వే జోన్ ప్రారంభం




ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ముఖ్యంగా ఉత్తరాంధ్రవాసుల కల నెరవేరబోతోంది. కొత్త రైల్వే జోన్‌కు సంబంధించి అపాయింటెడ్ డేకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. అన్ని కుదిరితే ఏప్రిల్ 1 నుంచి కొత్త రైల్వేజోన్ కార్యకలాపాలు ప్రారంభించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే విభజన ప్రక్రియలో భాగంగా.. ఆరు డివిజన్లు విడిపోతున్నాయి. దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్‌లు మాత్రమే ఉంటాయి. కొత్తగా దక్షిణ కోస్తా జోన్ ఏర్పాటు కాబోతోంది.. అందులో కొత్తగా ఏర్పడే విశాఖపట్నం డివిజన్, తూర్పుకోస్తా జోన్‌లో కొంతభాగం, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు కలిపి ఉంటాయి.కొత్తగా ఏర్పాటవుతున్న రైల్వే జోన్‌కు ఏప్రిల్ 1న అపాయింటెడ్ డేగా ప్రకటించే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటి నుంచి చూస్తే ఆరు వారాల సమయం ఉంది.. మరి అంత తక్కువ సమయం సరిపోతుందా అనే అంశంపై కూడా తెరపైకి వచ్చింది. త్వరలోనే దీనిపై ఓ క్లారిటీ వస్తుందని.. ఈ నెలాఖరు లోపు కొత్త జోన్ అపాయింటెడ్ డేపై నోటిఫికేషన్ వస్తుందని భావిస్తున్నారు. రైల్వే బోర్డుకు తొమ్మిది నెలల క్రితమే డివిజన్ల వారీగా విభజన ప్రక్రియతో పాటుగా మిగిలిన అంశాలపై డీపీఆర్ పంపించారు. ఈ మేరకు విభజన ప్రక్రియను చేపట్టారు. ఈ నెలలోనే అపాయింటెడ్ డే ప్రకటిస్తారని భావిస్తున్నారు.కేంద్రం ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. గత పదేళ్లుగా కొత్త రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రం నుంచి వినతులు అందజేశారు. గతేడాది ఫిబ్రవరి నెలలో కేంద్ర కేబినెట్ కొత్త రైల్వే జోన్‌కు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి కొత్త రైల్వే జోన్‌కు జీఎంతో పాటుగా అవసరమైన అధికారుల్ని, మిగిలిన కసరత్తును చేపట్టింది. ఈ మేరకు అవసరమైన సరిహద్దుల్లో మార్పులు చేర్పులు, రైళ్ల నిర్వహణ, ఆదాయ వ్యయాలు వంటి అంశాలపై కసరత్తు చేశారు. ఇప్పుడు అపాయింటెడ్ డేను ప్రకటించే దిశగా అడుగులుపడుతున్నాయి. అలాగే ఆయా డివిజన్లలో మార్పులు, చేర్పులు చేయనున్నారు.విశాఖపట్నంలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ జీఎం తాత్కాలిక కార్యాలయాన్ని సిరిపురంలో ఉన్న డెక్ భవనంలో ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ రెండు అంతస్తుల్ని లీజు కింద తీసుకున్నారు. అలాగే దక్షిణ కోస్తా రైల్వే జోన్ శాశ్వత ప్రధాన కార్యాలయం పనులు కూడా వేగవంతం అయ్యాయి. ముడసర్లోవలో ఏపీ సర్కార్ భూమిని కేటాయించగా.. అక్కడ పనులు ప్రారంభం అయ్యాయి.. గతేడాది జనవరిలో ప్రధాని మోదీ ఈ పనులకు వర్చువల్ ద్వారా శంకుస్థాపన చేశారు. మొత్తం 54 ఎకరాలను కార్యాలయం కోసం కేటాయించారు. రూ.192 కోట్లతో పరిపాలనా భవనానికి ఖర్చవుతుందని అంచనా వేశారు.. 12 అంతస్తుల్లో భవనం నిర్మిస్తున్నారు.

# గన్నవరం విమానాశ్రయం వద్ద చక్కర్లు కొట్టిన బిల్ గేట్స్ విమానం



**విజయవాడ, ఫిబ్రవరి 16:** విజయవాడ(గన్నవరం) అంతర్జాతీయ విమానాశ్రయంపై బిల్ గేట్స్ ప్రయాణిస్తున్న ప్రత్యేక విమానం 15 నిమిషాలపాటు చక్కర్లు కొట్టింది. ఉదయం వేళ విజయవాడ పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రన్‌వే స్పష్టంగా కనిపించలేదు. దీంతో సుమారు 15 నిమిషాలపాటు గాలిలోనే విమానం నిరీక్షించాల్సి వచ్చింది. అసలేం జరిగింది?ఉదయం వేళ విజయవాడ పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రన్‌వే స్పష్టంగా కనిపించలేదు. విమానాల రాకపోకలకు అవసరమైన విజిబిలిటీ కనిష్ట స్థాయికి పడిపోయింది. ఈ క్రమంలోనే ప్రపంచ కుబేరుడు, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ప్రయాణిస్తున్న విమానం ఎయిర్ పోర్టుకు చేరుకున్నప్పటికీ, ఏటీసీ ) సిగ్నల్ అనుమతించకపోవడంతో పైలట్లు గాలిలోనే విమానాన్ని చక్కర్లు కొట్టించారు. సుమారు 15 నిమిషాల పాటు గాలిలోనే నిరీక్షించాల్సి వచ్చింది. అనంతరం, వాతావరణం కాస్త అనుకూలించడంతో ఏటీసీ అధికారుల ఆదేశాలతో విమానం సురక్షితంగా రన్‌వేపై ల్యాండ్ అయింది.కీలక పర్యటనపై ఉత్కంఠఏపీ ప్రభుత్వంతో సంజీవని వైద్య సేవ సహా కొన్ని కీలక సామాజిక ప్రాజెక్టుల చర్చల నిమిత్తం బిల్ గేట్స్ అమరావతి వస్తున్న సంగతి తెలిసిందే. సీఎం చంద్రబాబుతో చర్చల అనంతరం బిల్ గేట్స్ ఏ ప్రకటన చేస్తారన్నది అందరికీ ఆసక్తికరంగా మారింది.

# గన్నవరంలో బిల్ గేట్స్‌కు ఘన స్వాగతం



**అమరావతి, ఫిబ్రవరి 16:** గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్‌తోపాటు ఆయన ప్రతినిధి బృందం సోమవారం ఉదయం ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా వారికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌తోపాటు పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. అంతకు ముందు పొగ మంచు కారణంగా దాదాపు 15 నిమిషాలపాటు.. బిల్స్ గేట్స్ ప్రతినిధుల బృందం ప్రయాణిస్తున్న విమానం గాల్లోనే చక్కర్లు కొట్టింది. ఏటీసీ అనుమతి ఇవ్వడంతో గన్నవరం ఎయిర్ పోర్టులో విమానం ల్యాండ్ అయింది. ఇక బిల్ గేట్స్ ప్రతినిధి బృందంతోపాటు స్వాగతం పలికిన మంత్రులు, అధికారుల బృందం వెలగపూడిలోని సచివాలయానికి ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరారు. సచివాలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు వీరికి స్వాగతం పలకనున్నారు. అనంతరం బిల్ గేట్స్ ప్రతినిధి బృందంతో వారంతా సమావేశం కానున్నారు.గేట్స్ ఫౌండేషన్ సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు విస్తరించే అంశంపై వీరంతా చర్చించనున్నారు. ఆ తర్వాత ఆర్టీజీఎస్ కేంద్రానికి చేరుకుని.. పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని బిల్ గేట్స్ ప్రతినిధి బృందం పరిశీలించనుంది. రియల్ టైమ్ గవర్నెన్స్ విధి విధానాలు, ఫలితాలను ఈ సందర్భంగా బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించనున్నారు.అలాగే గేట్స్ బృందంతో సీఎం, మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశం కానున్నారు. ఇందులో స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలు, ప్రజారోగ్యం, వ్యవసాయం, విద్య తదితర రంగాల్లో చేపట్టిన సంస్కరణలపై సీఎం ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న మెడ్ టెక్, డయాగ్నస్టిక్స్ సేవలు, సంజీవని తదితర ప్రాజెక్టులను బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు వివరిస్తారు.బిల్ గేట్స్‌కు చెందిన గేట్స్ ఫౌండేషన్ సహకారంతో సంజీవని ప్రాజెక్ట్ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఉండవల్లి సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో బిల్ గేట్స్ బృందం పర్యటించనుంది. అక్కడ డ్రోన్లు, ఏఐ టెక్నాలజీ సహకారంతో చేపట్టే సాగు విధానాన్ని ఈ బృందం పరిశీలించనుంది. ఈ బృందం వెంట సీఎం చంద్రబాబుతోపాటు మంత్రులు, అధికారులు ఉండనున్నారు.

## 2029లో ఆలయాల ముందు అడుక్కు తింటావ్.. కిరాక్ ఆర్పీకి వైసీపీ నేత వార్నింగ్

**అమరావతి:** కమెడియన్, టీడీపీ మద్దతుదారుడు కిరాక్ ఆర్పీ మీద వైసీపీ శ్రేణులు భగ్గుమంటున్నాయి, వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను అనుకరిస్తూ కిరాక్ ఆర్పీ మాట్లాడిన మాటలు, తీరుపై వైసీపీ నేతలు, కార్యకర్తలు మండిపడుతున్నారు. కిరాక్ ఆర్పీ ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలంటూ హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగ మల్లేశ్వరి .. కిరాక్ ఆర్పీపై విరుచుకుపడ్డారు. కిరాక్ ఆర్పీకి వార్నింగ్ ఇచ్చారు. తీరు మార్చుకోకుంటే 2029లో ఆలయాల ముందు అడుక్కుతినే రోజులొస్తాయంటూ గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది." కిరాక్ ఆర్పీ.. ఒళ్లు బలిసి మాట్లాడుతున్నావ్. ఎవరిని పడితే వాళ్లను, ఏదిపడితే అది మాట్లాడుతున్నావ్. కాస్త ఒళ్లూ, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు. లోపాలుంటే చెప్పటంలో తప్పులేదు. కానీ వ్యక్తిలోని లోపాన్ని అవహేళన చేస్తూ నువ్వు చేస్తున్న యాక్టింగ్, రాబోయే రోజులలో నీకు ప్రాక్టీస్ అవుతుంది. బొత్స గారి గురించి మాట్లాడే అర్హత నీకుందా. ఆయన చిటికెన వేలి మీద ఉన్న వెంట్రుకతో కూడా నువ్వు సమానం కాదు. పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంలా నీ గురించి ఎందుకులే అనుకున్నా. కానీ చాలా శ్రుతిమించిపోయావ్. జాగ్రత్త."“ఉత్తరాంధ్ర ప్రాంతానికి వస్తే సొరకు ఎరేసినట్లు వేసేస్తారు. ఎవరిని చూసి మాట్లాడుతున్నావ్. కోటీ 32 లక్షల మంది తొక్కిపట్టి నార తీసే రోజు వస్తుంది. కంట్రోల్‌గా ఉండు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మర్యాదగా ఉంటే బాగుంటుంది. నేతలపై ఇష్టానుసారం మాట్లాడితే.. ఇప్పుడు చేసే యాక్టింగ్ నిజమవుద్ది. ఏ గుళ్ల ముందో, రైల్వేస్టేషన్ల ముందో, బస్టాండ్ల వద్దో అడుక్కుంటావ్.. నోరు, ప్రవర్తన అదుపులో పెట్టుకో అంటూ వైసీపీ నేత నాగ మల్లేశ్వరి వార్నింగ్ ఇచ్చారు.

# భారత్ చేతిలో భారీ ఓటమి



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో టీమ్ ఇండియా తన దూకుడైన ప్రదర్శనను కొనసాగిస్తూ, సంప్రదాయ ప్రత్యర్థి పాకిస్తాన్‌ను 61 పరుగుల భారీ తేడాతో ఓడించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్, కొలంబోలోని కఠినమైన పిచ్‌పై 175 పరుగుల స్కోరు సాధించింది. ఆ తర్వాత అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో పాకిస్తాన్‌ను కేవలం 114 పరుగులకే ఆలౌట్ చేసింది. ఇషాన్ కిషన్ బ్యాటింగ్‌లో మెరిశాడు. అతను 77 పరుగులతో జట్టు స్కోరుకు బలమైన పునాది వేశాడు. బౌలర్లు సమిష్టిగా రాణించడంతో భారత్‌కు సులభమైన విజయం లభించింది.సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత్ సూపర్ ఎయిట్స్‌కు అర్హత సాధించిన తొలి జట్టుగా నిలిచింది. మరోవైపు, పాకిస్తాన్ ఓటమితో గ్రూప్ పట్టికలో మూడో స్థానానికి పడిపోయింది. మెరుగైన నెట్ రన్‌రేట్ () కారణంగా అమెరికా రెండో స్థానానికి చేరుకుంది.ఇంకా రెండు మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉండగా, గ్రూప్-ూా నుంచి భారత్ సూపర్ ఎయిట్స్‌కు చేరిన తొలి జట్టుగా నిలిచింది. మిగిలిన ఒక స్థానానికి పాకిస్తాన్, యునైటెడ్ స్టేట్స్ మధ్య పోటీ కొనసాగుతోంది. గ్రూప్ దశలోనే బయటపడే ప్రమాదం ఎదురవుతుండటంతో, పాకిస్తాన్ ఎలా సూపర్ ఎయిట్స్‌కు చేరగలదో ఇప్పుడు చూద్దాం.భారత్ చేతిలో ఓటమి తర్వాత పాకిస్తాన్ సూపర్ 8కు ఛాన్స్ ఉందా.సల్మాన్ అలీ ఆఘా నాయకత్వంలో పాకిస్తాన్ టీ20 ప్రపంచకప్ 2026ను అద్భుతంగా ఆరంభించింది. తొలి రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. నెదర్లాండ్స్‌పై 3 వికెట్ల తేడాతో గెలవగా, యునైటెడ్ స్టేట్స్‌పై 32 పరుగుల తేడాతో సులభంగా విజయం సాధించింది.అయితే, భారత్ చేతిలో 61 పరుగుల తేడాతో ఓడిపోవడంతో పాకిస్తాన్ నెట్ రన్‌రేట్ -0.403కి పడిపోయింది. దాంతో పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి దిగజారింది. అమెరికా మాత్రం ం0.787 చీ==తో రెండో స్థానానికి చేరుకుంది.యునైటెడ్ స్టేట్స్ తమ అన్ని గ్రూప్ మ్యాచ్‌లు పూర్తిచేసిన నేపథ్యంలో, పాకిస్తాన్ సూపర్ ఎయిట్స్‌కు అర్హత సాధించాలంటే చివరి గ్రూప్ మ్యాచ్‌లో నమీబియాపై తప్పనిసరిగా గెలవాలి. ఒకవేళ నమీబియా అనూహ్యంగా విజయం సాధిస్తే, పాకిస్తాన్ టోర్నమెంట్ నుంచి నిష్క్రమిస్తుంది. అప్పుడు భారత్‌తో పాటు అమెరికా సూపర్ ఎయిట్స్‌కు అర్హత సాధిస్తుంది.భారత్ పాకిస్తాన్‌కు సహాయం చేస్తుందా?ఆశ్చర్యకరంగా, గ్రూప్-ఏ పాయింట్ల పట్టికలో నెదర్లాండ్స్ నాలుగో స్థానంలో ఉంది. ఇప్పటికే ఒక మ్యాచ్ గెలిచింది. చాలా అరుదైన పరిస్థితుల్లో నెదర్లాండ్స్ భారత్‌ను ఓడిస్తే, ఆ జట్టు నెట్ రన్‌రేట్ పాకిస్తాన్ కంటే మెరుగ్గా మారే అవకాశాలు ఉన్నాయి.అయితే, పాకిస్తాన్ జం నమీబియా మ్యాచ్ ముందే జరుగుతుండటంతో, సల్మాన్ అలీ ఆఘా నాయకత్వంలోని జట్టు తమ భవితవ్యాన్ని తమ చేతుల్లోనే ఉంచుకోవాలంటే నమీబియాపై గెలవాల్సిందే.పాకిస్తాన్ నమీబియాపై గెలిస్తే, భారత్ జం నెదర్లాండ్స్ మ్యాచ్ ఫలితం పాకిస్తాన్ అర్హతపై ఎలాంటి ప్రభావం చూపదు.

# సైబర్ క్రైమ్ ఇన్సూరెన్స్ డిజిటల్ మోసాల్లో నష్టపోతే క్లెయిమ్ చేసుకోవచ్చు! పూర్తి వివరాలు ఇవే




డిజిటల్ చెల్లింపులు మన దైనందిన జీవితంలో భాగమయ్యాయి. మొబైల్ బ్యాంకింగ్, ఖూ×, ఆన్‌లైన్ లావాదేవీలు జీవితాన్ని సులభతరం చేశాయి, కానీ అవి సైబర్ మోసాల ప్రమాదాన్ని కూడా విపరీతంగా పెంచాయి. కొన్నిసార్లు అజాగ్రత్త లేదా తప్పు క్లిక్ కొన్ని నిమిషాల్లో సంవత్సరాల పొదుపును తుడిచిపెట్టేస్తుంది. అటువంటి పరిస్థితుల్లో సైబర్ ఇన్సూరెన్స్ శక్తివంతమైన రక్షణగా ఉద్భవించింది. భారత్‌లో గత కొన్ని సంవత్సరాలుగా డిజిటల్ మోసం కేసులు గణనీయంగా పెరిగాయి. సులభమైన ఇంటర్నెట్ యాక్సెస్, అవగాహన లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని, సైబర్ నేరస్థులు ఫిషింగ్ కాల్స్, నకిలీ లింక్‌లు, ౯ూ మోసం, ఖూ× స్కామ్‌ల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. చాలా మంది కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోయారు. అటువంటి పరిస్థితిలో సైబర్ బీమా ఆర్థిక పరిహారం, హామీని అందిస్తుంది.ఈ పాలసీ కింద మీరు ఖూ× మోసం, డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్ స్కామ్‌లు, ఫిషింగ్ ఇమెయిల్‌లు, ఆన్‌లైన్ హ్యాకింగ్ లేదా గుర్తింపు దొంగతనం బారిన పడితే, బీమా కంపెనీ నిబంధనలు, షరతుల ప్రకారం మీకు నష్టాన్ని భర్తీ చేస్తుంది. కొన్ని పాలసీలలో చట్టపరమైన సహాయం, డేటా రికవరీ వంటి సేవలు కూడా ఉంటాయి. ఇది మీ బ్యాంక్ బ్యాలెన్స్‌ను రక్షించడమే కాకుండా డిజిటల్ లావాదేవీలు చేసేటప్పుడు మీపై విశ్వాసాన్ని కూడా కలిగిస్తుంది. దేశంలో ఖూ×, ఆన్‌లైన్ చెల్లింపుల వినియోగం క్రమంగా పెరుగుతోంది. లక్షలాది మంది ప్రజలు రోజూ డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. సౌలభ్యం పెరిగినప్పటికీ, మోసపూరిత పద్ధతులు కూడా మరింత చాతుర్యంగా మారాయి. అందువల్ల జాగ్రత్త మాత్రమే కాదు, అదనపు భద్రత కూడా చాలా అవసరం.ఆరోగ్యం, జీవిత బీమా ఎంత అవసరమో, డిజిటల్ యుగంలో సైబర్ బీమా కూడా అంతే అవసరమని ఆర్థిక సలహాదారులు విశ్వసిస్తున్నారు. ఇది ఆర్థిక భద్రతను మాత్రమే కాకుండా మనశ్శాంతిని కూడా అందిస్తుంది. ఈ డిజిటల్ ఇండియా యుగంలో సురక్షితంగా ఉండటం చాలా ముఖ్యం. సైబర్ బీమా అనేది మీరు కష్టపడి సంపాదించిన డబ్బును ఆన్‌లైన్ మోసం నుండి రక్షించడంలో సహాయపడే ఒక తెలివైన అడుగు, మీరు ఆందోళన లేకుండా డిజిటల్ లావాదేవీలను నిర్వహించడానికి ఇది ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.

# ఇషాన్ కిషన్ పెళ్లిపై స్పందించిన తల్లి



టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం సాధించింది. ఈ గెలుపులో ఇషాన్ కిషన్ కీలక పాత్ర పోషించాడు. 77 పరుగులతో పాక్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. భారత్-పాక్ మ్యాచ్‌లో ఇండియా గెలవడం, ఈ గేమ్?లో ఇషాన్ ఆడిన ఆటను ప్రముఖులు ప్రశంసించారు. అతని చిన్ననాటి కోచ్ ఉత్తమ్ మజుందార్ సహా, ఇషాన్ తల్లి కూడా తన కొడుకు ఆటపై తెగ సంబరపడిపోయారు. అంతేకాదు, ఇషాన్ పెళ్లిపై కూడా ఆమె కీలక కామెంట్స్ చేశారు.పాట్నలో ఉంటున్న ఇషాన్ తల్లిదండ్రులు ప్రణవ్, సుచిత్ర తమ కుమారుడి ప్రదర్శన, భారత విజయంపై హర్షం వ్యక్తం చేశారు. తండ్రి ప్రణవ్ మాట్లాడుతూ టీమ్ ఇండియా గెలిచినందుకు గర్వంగా ఉందన్నారు. ఇషాన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారని చెప్పారు. గత రెండేళ్లుగా ఇషాన్ అతను చాలా కష్టపడ్డాడని, నిరంతరాయంగా దేశవాళీ క్రికెట్ ఆడుతూ బ్యాటింగ్‌పైనే దృష్టి పెట్టాడని పేర్కొన్నారు.భారత్ విజయంపై ఇషాన్ తల్లి కూడా స్పందించారు. అదే సమయంలో తన కుమారుడి పెళ్లి గురించి వస్తున్న వార్తలపై కూడా ఆమె క్లారిటీ ఇచ్చారు. పాకిస్థాన్‌పై విజయం సాధించిన టీమిండియాకు అభినందనలు తెలిపారు. ఇక ఇషాన్ పెళ్లిపై ఆమె చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. పెళ్లికి సంబంధించిన చర్చలు చేయడం లేదన్నారు. అసలు అతనికి ఇంకా పెళ్లి వయసు కూడా రాలేదని ఆమె చెప్పడం గమనార్హంఇదిలా ఉండగా, తన శిష్యుడి ప్రదర్శనపై అతని చిన్ననాటి కోచ్ ఉత్తమ్ మజుందార్ ఆనందం వ్యక్తం చేశారు. చిరకాల ప్రత్యర్థులపై ఒత్తిడితో కూడిన మ్యాచ్‌లో ఇషాన్ ఆడిన తీరును ఆయన కొనియాడారు. ' ఇషాన్ 40 బంతుల్లో 77 పరుగులు చేశాడు. పాకిస్థాన్‌పై ఈ స్థాయిలో స్కోరు చేయడం నిజంగా మెచ్చుకోదగ్గ విషయం. నీ ఇన్నింగ్స్‌ను దేశానికి అంకితం చేయాలని నేను నిన్ననే అతనికి చెప్పాను. ఇంతటి ఒత్తిడి ఉన్న మ్యాచ్‌లో అతను ఆడిన తీరు పట్ల ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారు. గతంలో ఆసియా కప్‌లో కూడా అతను పాకిస్థాన్‌పై 80 పైచిలుకు పరుగులు చేశాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా చక్కగా రాణించాడు' అని ఉత్తమ్ మజుందార్ పేర్కొన్నారు.గర్ల్‌ఫ్రెండ్ పేరును బయటపెట్టన ఇషాన్ తాతమ్యాచ్‌కు ముందు ఇషాన్ కిషన్ తాత అనురాగ్ పాండే మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తన మనవడి పెళ్లికి సంబంధించి ఒక కీలక విషయాన్ని వెల్లడించారు. జాతీయ మీడియా సంస్థ ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇషాన్ గర్ల్‌ఫ్రెండ్ పేరును పొరపాటున ప్రస్తావించారు. అప్పటి నుంచి ఇషాన్ పెళ్లిపై వార్తలు రావడం మరింత ఎక్కువ అయ్యాయి. ఇషాన్ తాత మాట్లాడిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఇంతకీ ఇషాన్ తాతయ్య ఏమన్నారంటే?"ఇషాన్ ఎవరిని పెళ్లి చేసుకున్నా మాకు సమ్మతమే. అతని అన్నయ్య పల్లవిని పెళ్లి చేసుకుంటానంటే మేము ఒప్పుకున్నాం. ఇప్పుడు ఇషాన్ విషయంలో కూడా అలాగే చేస్తాం. అదిథి అతని గర్ల్‌ఫ్రెండ్. ఆమె జైపూర్‌లో ఉంటుంది. ఆమె ఒక మోడల్. మిస్ ఇండియా పోటీలో రన్నరప్‌గా నిలిచింది. మా పిల్లల సంతోషమే మాకు ముఖ్యం" అని ఆయన తెలిపారు.ఎవరీ అదితి హుండియా?ఇషాన్ కిషన్ గర్ల్‌ఫ్రెండ్‌గా చెప్పబడుతున్న అదితి హుండియా 'మిస్ దివా 2018' విజేత. ఆమె రాజస్థాన్‌లోని జైపుర్‌కు చెందిన అమ్మాయి. మోడలింగ్‌తో పాటు, ఆమెకు "లేబుల్ అదితి హుండియా" అనే సొంత ఫ్యాషన్ బ్రాండ్ కూడా ఉంది. ఆమె తండ్రి జైపుర్‌లో ప్రముఖ వ్యాపారవేత్త. నిజానికి ఇషాన్ కిషన్, అదితి హుండియా రిలేషన్‌లో ఉన్నట్లు 2019 ఐపీఎల్ ఫైనల్ సమయంలోనే ఊహాగానాలు మొదలయ్యాయి. అదితి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు 2,70,000 కంటే ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్నారు.

# జియో సరికొత్త సంచలనం.. 3 ఖండాలు, 15 దిగ్గజ టెక్ కంపెనీలతో ఒప్పందం




రిలయన్స్ జియో ప్రపంచ స్థాయిలో మరో పెద్ద విజయాన్ని సాధించింది. మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్‌తో సహా ప్రపంచంలోని 15 ప్రముఖ టెక్ కంపెనీలు కలిసి 'ట్రస్టెడ్ టెక్ అలయన్స్' (ఱూూ)ను ఏర్పాటు చేశాయి. భారత్ నుండి ఈ కూటమిలో జియో ఏకైక సభ్యుడు. డేటా దొంగతనం ముప్పును తొలగించి, ప్రపంచ స్థాయిలో సాంకేతికతను పారదర్శకంగా మార్చగలిగేలా ూా×, 5+, క్లౌడ్ టెక్నాలజీ కోసం సురక్షితమైన, నమ్మదగిన నియమాలను రూపొందించడం దీని లక్ష్యం. ఆఫ్రికా, ఆసియా, యూరప్, ఉత్తర అమెరికా నుండి 15 ప్రధాన కంపెనీలు 'ట్రస్టెడ్ టెక్ అలయన్స్' (ఱూూ) ఏర్పాటును ప్రకటించాయి. ఇది ప్రపంచం విశ్వసించగల, గుర్తించగల కనెక్టివిటీ, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సెమీకండక్టర్లు, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం సాంకేతికతలను రూపొందించడానికి కలిసి వచ్చిన సారూప్య అంతర్జాతీయ టెక్ కంపెనీల సమూహం. ఈ కూటమిలో భారతదేశానికి చెందిన జియో ప్లాట్‌ఫామ్‌లు ఉన్నాయి. జర్మనీలో జరిగిన మ్యూనిచ్ భద్రతా సమావేశం సందర్భంగా ఈ కూటమిని ప్రకటించారు.ఈ దిగ్గజ కంపెనీలు కూటమిలో భాగంఈ కూటమి వ్యవస్థాపక సభ్యులలో అమెజాన్ వెబ్ సర్వీసెస్, మైక్రోసాఫ్ట్, గూగుల్ క్లౌడ్, ఎరిక్సన్, నోకియా, ూూూ, చీు వంటి 15 గ్లోబల్ టెక్ కంపెనీలు ఉన్నాయి. భవిష్యత్తులో మరిన్ని కంపెనీలు దీనితో అనుబంధం కలిగి ఉంటాయని ఈ కూటమి చెబుతోంది. దీనితో పాటు, జాతీయ, ప్రపంచ స్థాయిలో దాని సాంకేతికతను మెరుగుపరచడం, ఇతర కంపెనీలతో పోటీని తట్టుకుని నిలబడటం, బలమైన డిజిటల్ వ్యవస్థను సృష్టించడం వంటి పనులు కొనసాగుతాయి.

# పాకిస్థాన్‌ను ఆటాడుకున్న బౌలర్లు




టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌పై భారత్ జైత్రయాత్ర కొనసాగుతోంది. పొట్టి కప్పు టోర్నీలో పాకిస్థాన్‌పై భారత్ మరోసారి విజయ దుందుభి మోగించింది. తాజా ఎడిషన్‌లో ఆదివారం కొలంబో వేదికగా జరిగిన మ్యాచ్‌లో పాక్‌ను 61 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన టీమ్‌ఇండియా, దాయాది జట్టుపై తమ ట్రాక్ రికార్డ్‌ను మెరుగుపర్చుకుంది. తాజా విజయంతో ఈ వరల్డ్‌కప్?లో భారత్ సూపర్ 8 దశకు దూసుకుపోయింది.176 పరుగుల ఛేదనలో దిగిన పాక్‌కు భారత్ బౌలర్లు చుక్కలు చూపించారు. పాకిస్థాన్ 18 ఓవర్లలో 114 పరుగులు ఆలౌటైంది. ఉస్మాన్ ఖాన్ (44 పరుగులు) ఒక్కడే రాణించాడు. జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, హార్దిక్ పాండ్య తలో 2 వికెట్లు, కుల్దీప్ యాదవ్, తిలక్ వర్మ చెరో 1 వికెట్ పడగొట్టారు. దీంతో ఈ వరల్డ్?కప్?లో భారత్ వరుసగా మూడు విజయాలు నమోదు చేసింది. సూపర్ హాఫ్ సెంచరీతో రాణించిన ఇషాన్ కిషన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు' లభించింది.అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 స్కోంచేసింది. ఇషాన్ కిషన్ (77 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (32 పరుగులు) ఫర్వాలేదనిపించాడు. పాకిస్థాన్ బౌలర్లలో సైమ్ ఆయూబ్ 3, సల్మాన్ అఘా, షహీన్ అఫ్రిదీ, ఉస్మాన్ తారిఖ్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.దేశవ్యాప్తంగా సంబరాలుపాకిస్థాన్?పై భారత్ ఘన విజయం సాధించడంతో దేశవ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. ప్రయాగ్?రాజ్, అహ్మదాబాద్, హైదరాబాద్, బంగాల్?లాంటి ప్రధాన నగరాల్లో అభిమానులు రోడ్లపైకి వచ్చి సంబరాలు చేసుకుంటున్నారు.మూడో అత్యల్పంటీ20 వరల్డ్?కప్? హిస్టరీలో పాకిస్థాన్?కు ఇది మూడో అత్యల్ప స్కోర్. 2014 వరల్డ్?కప్?లో మీర్పూర్ వేదికగా వెస్టిండీస్?తో జరిగిన మ్యాచ్?లో 82 పరుగులకే కుప్పకూలింది. ఇదే పొట్టి కప్పులో పాక్?కు అత్యల్ప స్కోరు. 2024 ఎడిషన్?లో భారత్?తో మ్యాచ్?లో పాక్ 113-7 స్కోర్?కే పరిమితమైంది. ఇది రెండో అత్యల్ప స్కోరు. అలాగే పరుగుల పరంగా పాకిస్థాన్?కు ఇది రెండో ఘోరమైన ఓటమి. 2014లో విండీస్?పై 84 రన్స్? తేడాతో ఓడింది.ఈ మ్యాచ్?లో పాకిస్థాన్ సరికత్త ప్రయత్న చేసింది. ఆరుగురు స్పిన్నర్లతో ఏకంగా 18 ఓవర్లు బౌలింగ్ చేయించింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే ఇలా ఆరుగురితో బౌలింగ్ చేయించిన తొలి జట్టుగా పాక్ రికార్డ్ కొట్టింది. ఈ మ్యాచ్?లో సల్మాన్ అలీ అఘా, సైమ్ ఆయూబ్, మహ్మద్ నవాజ్, అబ్రార్ అహ్మద్, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ తారిఖ్ బౌలింగ్ చేశారు. ఇందులో నవాజ్, తారిఖ్, ఆయూబ్ పూర్తి ఓవర్ల (4) కోటా వేయగా, అబ్రార్ మూడు, సల్మాన్ అఘా రెండు, షాదాబ్ ఖాన్ ఒక ఓవర్ వేశారు. ఇక పేసర్ షహీన్ అఫ్రిదీ రెండు ఓవర్లు బౌలింగ్ చేశాడు.

# ప్రపంచ పటంలో విశాఖకు ప్రత్యేక గుర్తింపు.. దేశంలో మొట్టమొదటి AI డేటా నగరంగా సాగర తీరం..!




ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన నగరమైన విశాఖపట్నం భారతదేశ కృత్రిమ మేధస్సు ఆశయాలకు కేంద్రంగా మారనుంది. దేశంలో మొట్టమొదటి ూా×-కేంద్రీకృత డేటా నగరాన్ని ఇక్కడ అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. అంతర్జాతీయ ఇంటర్నెట్ కనెక్టివిటీ కారణంగా ఈ సముద్ర తీరప్రాంత నగరం వ్యూహాత్మకంగా ముఖ్యమైనదిగా మారబోతుంది. ఈ ప్రణాళిక ప్రకారం, నగరం నుండి 100 కిలోమీటర్ల వ్యాసార్థంలో ఒక ఇంటిగ్రేటెడ్ డేటా పర్యావరణ వ్యవస్థను సృష్టించనున్నారు. హైపర్‌స్కేల్ డేటా సెంటర్లు, సర్వర్ తయారీ, అధునాతన శీతలీకరణ వ్యవస్థలు వంటి సౌకర్యాలను ఇక్కడ అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ూా× రేసులో అమెరికా, చైనా వంటి శక్తులతో పోటీ పడటానికి భారతదేశానికి సహాయపడుతుంది.విశాఖపట్నం తెలుగు రాష్ట్రాల్లో ఒక ముఖ్య ఓడరేవు నగరం. దాని తీరప్రాంత స్థానం కారణంగా, అనుకూలమైన భౌగోళిక స్థానాన్ని కలిగి ఉంది. ఇది భారతదేశాన్ని ఆగ్నేయాసియాతో అనుసంధానించే సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్‌కు ప్రత్యక్ష కనెక్టివిటీని అందిస్తుంది. సింగపూర్‌ను అనుసంధానించే జలాంతర్గామి కేబుల్ కోసం ల్యాండింగ్ పాయింట్‌గా ఈ నగరాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ఇది ూా× కంపెనీలకు నేరుగా ప్రయోజనం చేకూరుస్తుంది. అధిక-వేగం, తక్కువ-జాప్యం డేటా బదిలీని అందిస్తుంది. డేటా వేగం గురించి తక్కువ ఆందోళనలతో, పెద్ద ఎత్తున ూా× ప్రాజెక్టులు ఇక్కడ సులభంగా అమలు చేయడం జరుగుతుంది.విశాఖపట్నం నుండి 100 కిలోమీటర్ల వ్యాసార్థంలో బలమైన, ఇంటిగ్రేటెడ్ డేటా నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఇది హైపర్‌స్కేల్ డేటా సెంటర్లు, సర్వర్ యూనిట్లు, అధునాతన శీతలీకరణ వ్యవస్థల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తుంది. ఇక్కడ తయారీ, సాంకేతిక మౌలిక సదుపాయాలను స్థాపించడానికి ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలను కూడా ఆకర్షిస్తోంది. ఇది ఐటీ రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా గణనీయమైన ఉపాధి అవకాశాలను కూడా సృష్టిస్తుంది. ఈ చొరవ విశాఖనగరానికి టెక్నాలజీ మ్యాప్‌లో కొత్త గుర్తింపును తీసుకురాబోతోంది.ప్రపంచ ూా× రేసులో అమెరికా, చైనాలు ప్రస్తుతం ముందంజలో ఉన్నాయి. ఇప్పుడు ప్రశ్న ూా× ని స్వీకరించాలా వద్దా అనేది కాదు, భారతదేశం ఎంత త్వరగా ముందుకు సాగగలదనేదే అని ఆంధ్రప్రదేశ్ ఐటీ మంత్రి నారా లోకేష్ స్పష్టంగా పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగే ూా× ఇండియా ఇంపాక్ట్ సమ్మిట్ 2026 కి ముందు ఒక ప్రకటన చేశారు. విశాఖపట్నం ఈ దిశలో ప్రధాన పాత్ర పోషిస్తుందని బిందువుగా మారాలని, ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించాలని ప్రభుత్వం కోరుకుంటోంది.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 700 కి పైగా ప్రాజెక్టులకు పెట్టుబడి ఒప్పందాలపై సంతకం చేసిందని ఆంధ్రప్రదేశ్ ఐటీ మంత్రి నారా లోకేష్ తెలిపారు. గూగుల్ తన అతిపెద్ద ూా× మౌలిక సదుపాయాల కేంద్రాన్ని అమెరికా వెలుపల ఇక్కడ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, బ్రూక్‌ఫీల్డ్, డిజిటల్ రియాలిటీ వంటి ప్రధాన సంస్థలు కూడా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెడుతున్నాయి. న్యూఢిల్లీలో జరుగుతున్న ూా× ఇండియా ఇంపాక్ట్ సమ్మిట్ 2026 ఈ దిశలో బలమైన పునాది వేయగలదని నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న జజులు, దేశాధినేతలు పాల్గొంటున్నారు. తత్ఫలితంగా, విశాఖపట్నంలో జరిగే ఈ ప్రాజెక్ట్ ప్రపంచ ూా× మ్యాప్‌లో భారతదేశాన్ని కొత్త ు చేర్చే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు



# కంటెంట్ ఉన్న కథలను ఎంచుకుంటూ దూసుకుపోతున్న కుర్ర భామ..

టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను కవ్విస్తున్నాయి. ఈ క్రమంలోనే శివాని నాగరం అనే ముద్దుగుమ్మ వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఈ అమ్మడు కేవలం నటి మాత్రమే కాదు గాయని , కూచిపూడి నృత్యకారిణి కూడా.. ఈ ముద్దుగుమ్మ 2024లో విడుదలైన "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టింది.అంబాజీపేట మ్యారేజి బ్యాండు చిత్రంలో ఆమె సుహాస్ సరసన లక్ష్మి పాత్రలో నటించి, తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. శివాని ఈ అవకాశాన్ని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వచ్చిన ఆడిషన్ మెసేజ్ ద్వారా పొందింది, మొదట హీరోయిన్ స్నేహితురాలి పాత్ర కోసం వెళ్లి, తర్వాత హీరోయిన్‌గా ఎంపికైంది.అంబాజీపేట మ్యారేజి బ్యాండు చిత్రంలో ఆమె సుహాస్ సరసన లక్ష్మి పాత్రలో నటించి, తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. శివాని ఈ అవకాశాన్ని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వచ్చిన ఆడిషన్ మెసేజ్ ద్వారా పొందింది, మొదట హీరోయిన్ స్నేహితురాలి పాత్ర కోసం వెళ్లి, తర్వాత హీరోయిన్‌గా ఎంపికైంది.ఆమె ప్రస్తుతం "లిటిల్ హార్ట్స్" అనే సినిమాలో నటిస్తోంది. అంతేకాకుండా, శివాని గాయనిగా కూడా తన ప్రతిభను చూపించింది, "ఆరంభం" అనే సినిమాలో "అమాయకంగా" అనే పాటను ఆలపించింది, ఇది ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ పొందింది.ఆమె ప్రస్తుతం "లిటిల్ హార్ట్స్" అనే సినిమాలో నటిస్తోంది. అంతేకాకుండా, శివాని గాయనిగా కూడా తన ప్రతిభను చూపించింది, "ఆరంభం" అనే సినిమాలో "అమాయకంగా" అనే పాటను ఆలపించింది, ఇది ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ పొందింది.ప్రస్తుతం సుహాస్ హీరోగా నటిస్తున్న హే భగవాన్ సినిమాలో నటిస్తుంది ఈ అమ్మడు. ఈ సినిమా ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ.. తన ఫొటోలతో అభిమానులను ఆకర్షిస్తోంది. ఈ బ్యూటీ ఫోటోలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం సుహాస్ హీరోగా నటిస్తున్న హే భగవాన్ సినిమాలో నటిస్తుంది ఈ అమ్మడు. ఈ సినిమా ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ.. తన ఫొటోలతో అభిమానులను ఆకర్షిస్తోంది. ఈ బ్యూటీ ఫోటోలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. ఆమె తన సహజమైన అందం, నటనా నైపుణ్యంతో యువతలో మంచి క్రేజ్ సొంతం చేసుకుంటుంది. శివాని హైదరాబాద్‌కు చెందిన తెలుగు అమ్మాయి. తెలుగు నటీమణులకు సినిమా రంగంలో మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుంటుంది ఈ భామ.ఆమె తన సహజమైన అందం, నటనా నైపుణ్యంతో యువతలో మంచి క్రేజ్ సొంతం చేసుకుంటుంది. శివాని హైదరాబాద్‌కు చెందిన తెలుగు అమ్మాయి. తెలుగు నటీమణులకు సినిమా రంగంలో మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుంటుంది ఈ భామ.



# నా సినిమా వాళ్ల సినిమాలా కాదన్నా నిఖిల్

యంగ్ హీరో నిఖిల్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తూ మెప్పిస్తున్నాడు. కంటెంట్ ఉన్న కథలను ఎంచుకుంటూ హిట్స్ అందుకుంటున్నాడు నిఖిల్. ఈ యంగ్ హీరో చివరిగా కార్తికేయ 2 సినిమాతో హిట్ అందుకున్నాడు. ఇక ఇప్పుడు స్వయంభు అనే సినిమాతో రాబోతున్నాడు. ఈ కుర్ర హీరో ఇప్పుడు తన ప్రతిష్టాత్మక 20వ చిత్రం'స్వయంభు'తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. భారీ స్థాయిలో నిర్మించబడిన ఈ హిస్టారికల్ యాక్షన్ ఎపిక్ కి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఎప్పటినుంచో జరుగుతుంది. ఇటీవలే షూటింగ్ ను పూర్తి చేసుకున్న స్వయంభు త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానింది.అప్పుడు అంట్లు తోమింది.. కట్ చేస్తే నటిగా సూపర్ క్రేజ్.. రాజకీయాల్లోనూ తోపు ఈమెఇక ఈ సినిమాలో అందాల భామలు సంయుక్త, నభా నటేష్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్ పై భువన్, శ్రీకర్ నిర్మించారు. ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. టాప్ క్లాస్ నిర్మాణ విలువలు, పవర్ ఫుల్ పాన్-ఇండియా విజన్ తో వస్తున్న స్వయంభు నిఖిల్ కెరీర్ లో వన్ ఆఫ్ ది బెస్ట్ సినిమాగా నిలుస్తుందని అంటున్నారు చిత్రయూనిట్. ఇదిలా ఉంటే ఇటీవలే ఈ సినిమా టీజర్ ను విడుదల చేశారు. ఈ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ టీజర్ మెప్పించినప్పటికీ.. కొందరు టీజర్ క్వాలిటీ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. క్వాలిటీ మిస్ అయ్యిందని.. హెచ్ డీ క్వాలిటీ రిలీజ్ చేయండి అంటూ కామెంట్స్ చేశారు.పేరుకే సీరియల్ సాంగ్.. వింటే ప్రేమలో పడిపోవాల్సిందే..!నాకు పెళ్లయింది అని చెప్పా.. ఆ సినిమా ఛాన్స్ మిస్ అయ్యింది..! షాకింగ్ విషయం చెప్పిన బిగ్ బాస్ బ్యూటీటెక్నీకల్ ఇష్యు వల్లే టీజర్ క్వాలిటీ తగ్గిందని చిత్రయూనిట్ చెప్పుకొచ్చింది. అలాగే ఇప్పుడు ఎఱ= క్వాలిటీతో టీజర్‌ను మళ్లీ రీ-అప్‌లోడ్ చేశారు. దీని పై హీరో నిఖిల్ స్పందిస్తూ సోషల్ మీడియాలో ఇలా రాసుకొచ్చాడు. యూట్యూబ్ ఎందుకు ఇలా గ్లిచ్ చేస్తుంది భయ్యా అని నిఖిల్ రాసుకొచ్చాడు. అలాగే ఇటీవల విడుదలైన కొన్ని సినిమాల్లా మా 'స్వయంభు' సినిమాలో ఎలాంటి ఏఐ వాడలేదు అని పోస్ట్ షేర్ చేశాడు నిఖిల్. దాంతో నిఖిల్ ఎవరిని ఉద్దేశించి ఆ పోస్ట్ షేర్ చేశాడు.? అంటూ నెటిజన్స్ ఆలోచనలో పడ్డారు. అయితే కొంతమంది రాజా సాబ్ అని అంటుంటే మరికొంతమంది రీసెంట్ గా విడుదలైన నాగబంధం సినిమాపై అని అంటున్నారు.

# ధురంధర్‌లో విలన్ ఛాన్స్ పై నాగార్జున కామెంట్స్





టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున సినిమాలకు ఉండే క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. కెరీర్ ప్రారంభం నుంచి వైవిధ్యమైన సినిమాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. రెగ్యులర్ కమర్షియల్ ఫార్మాట్ కాకుం డా నిత్యం ప్రయోగాత్మక చిత్రాల తో మెప్పిస్తున్నారు. ఇన్నాళ్లు హీరోగా అలరించిన నాగ్ ఇప్పుడు విలన్ పాత్రలలో నటించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఆరు పదుల వయసులోనూ ఏమాత్రం తరగని అందం, ఫిట్నెస్ లుక్స్ తోపాటు.. అటు బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో రాణిస్తున్నారు. అయితే ఇటీవల కొన్ని రోజులుగా నాగార్జునకు సంబంధించిన ఓ విషయం సోషల్ మీడియాలో వైరలవుతుంది. ఆయనకు బాలీవుడ్ బ్లాక్ బస్టర్ హిట్ మూవీ ధురంధర్ సినిమాలో ఛాన్స్ వచ్చిందని.. కానీ ఆయన దానిని వదులుకున్నారనే వార్తలు వినిపించాయి.తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ రూమర్స్ పై స్పందించారు నాగ్. అక్షయ్ ఖన్నా పాత్రను మీకు ఆఫర్ చేశారట నిజమేనా అని అడగ్గా.. అలాంటిదేమి లేదు. నాకు ఎవరూ ఏ పాత్ర చేయమని అడగలేదు. అయితే ధురంధర్ మూవీ సూపర్ హిట్. ఆదిత్యధర్ అద్భుతంగా తెరకెక్కించారు. ఆయన తీసిన ఉరి సినిమా కూడా ఇష్టమే. ధురంధర్ చిత్రంలో అందరూ ఎంతో చక్కగా నటించారు. అక్షయ్ ఖన్నా నటన సినిమాకు ప్రధాన బలం. ఎదురుచూస్తున్నా అని అన్నారు. ప్రస్తుతం నాగార్జున చేసిన కామెంట్స్ వైరలవుతున్నాయి.ధురంధర్ సినిమాలో బాలీవుడ్ హీరో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించారు. ఇందులో రెహమాన్ డెకాయిత్ పాత్రలో అక్షయ్ ఖన్నా యాక్టింగ్ అందుకుంది. నాగ్ 100వ గురించి అడగ్గా మేమేమి తొందరపడడం లేదు.. సినిమా తొందరగా పూర్తి చేయాలనే ఆలోచన లేదు అంటూ చెప్పుకొచ్చారు.



# బోలెడంత అందం ఉన్నా.. అవకాశాలు మాత్రం నిల్లు

ఇండస్ట్రీలో అందం అభినయం ఉన్నా అదృష్టం లేని భామ ఎవరు అంటే ముందు వరసలో కనిపించే పేరు కేతిక శర్మ. . బోలెడంత అందం ఉన్నా అదృష్టం లేని చిన్నది ఈ అమ్మడు. రొమాంటిక్ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది కేతిక శర్మ. ఇండస్ట్రీలో అందం అభినయం ఉన్నా అదృష్టం లేని భామ ఎవరు అంటే ముందు వరసలో కనిపించే పేరు కేతిక శర్మ. . బోలెడంత అందం ఉన్నా అదృష్టం లేని చిన్నది ఈ అమ్మడు. రొమాంటిక్ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది కేతిక శర్మ. తొలి సినిమాలోనే రొమాంటిక్ సీన్స్ లో దుమ్మురేపింది. ఆకాష్ పూరి హీరోగా నటించిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ఆతర్వాత లక్ష్య అనే సినిమా చేసింది కానీ ఈ సినిమా ఫ్లాప్ అయ్యింది. కానీ ఈ అమ్మడికి ఆఫర్స్ ఆగలేదు. తొలి సినిమాలోనే రొమాంటిక్ సీన్స్ లో దుమ్మురేపింది. ఆకాష్ పూరి హీరోగా నటించిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ఆతర్వాత లక్ష్య అనే సినిమా చేసింది కానీ ఈ సినిమా ఫ్లాప్ అయ్యింది. కానీ ఈ అమ్మడికి ఆఫర్స్ ఆగలేదు. వైష్ణవ్ తేజ్ తో రంగ రంగ వైభవంగా, అలాగే పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన బ్రో సినిమాలో చేసింది. కానీ ఆ సినిమా కూడా అంతగా ఆకట్టుకోలేకపోయింది. మొన్నామధ్య సింగిల్ అనే సినిమా చేసింది. శ్రీవిష్ణు హీరోగా నటించిన సింగిల్ సినిమా మంచి విజయాన్ని అందుకుంది.వైష్ణవ్ తేజ్ తో రంగ రంగ వైభవంగా, అలాగే పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన బ్రో సినిమాలో చేసింది. కానీ ఆ సినిమా కూడా అంతగా ఆకట్టుకోలేకఇండస్ట్రీలో అందం అభినయం ఉన్నా అదృష్టం లేని భామ ఎవరు అంటే ముందు వరసలో కనిపించే పేరు కేతిక శర్మ. . బోలెడంత అందం ఉన్నా అదృష్టం లేని చిన్నది ఈ అమ్మడు. రొమాంటిక్ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది కేతిక శర్మ. పోయింది. మొన్నామధ్య సింగిల్ అనే సినిమా చేసింది. శ్రీవిష్ణు హీరోగా నటించిన సింగిల్ సినిమా మంచి విజయాన్ని అందుకుంది.మతో కేతిక అకౌంట్ లో మొదటి హిట్ పడింది. కానీ ఈ అమ్మడి ఆతర్వాత ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రావడం లేదు. నితిన్ సినిమాలో స్పెషల్ సాంగ్ లో కనిపించింది. అందంతో కవ్విస్తున్నా ఈ చిన్నదానికి మాత్రం ఆఫర్స్ రావడం లేదు.. ప్రస్తుతం కొత్త సినిమా ఏది అనౌన్స్ చేయలేదు కేతిక. ఈ సినిమాతో కేతిక అకౌంట్ లో మొదటి హిట్ పడింది. కానీ ఈ అమ్మడి ఆతర్వాత ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రావడం లేదు. నితిన్ సినిమాలో స్పెషల్ సాంగ్ లో కనిపించింది. అందంతో కవ్విస్తున్నా ఈ చిన్నదానికి మాత్రం ఆఫర్స్ రావడం లేదు.. ప్రస్తుతం కొత్త సినిమా ఏది అనౌన్స్ చేయలేదు కేతిక. ఇప్పుడు ఈ అమ్మడు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. ప్రస్తుతం కేతిక చేతిలో సినిమాలు ఏవి లేవు. కానీ సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ ఫోటోలు, వీడియోలు షేర్ చస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ అమ్మడి ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది.ఇప్పుడు ఈ అమ్మడు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. ప్రస్తుతం కేతిక చేతిలో సినిమాలు ఏవి లేవు. కానీ సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ అమ్మడి ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది.

# ఆయనతో వీడియోలు చేసాక ఇంట్లోకి రానివ్వలేదు



హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకోవాలని ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. కానీ ఆశించిన స్థాయిలో అవకాశాలు అందుకోలేదు. బిగ్ బాస్ రియాల్టీ షో ద్వారా పాపులర్ అయ్యింది. అయినప్పటికీ ఈ ముద్దుగుమ్మకు సినిమాల్లో ఛాన్సులు రాలేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో యాక్టివ గా ఉంటుంది. ఇటీవల తన ప్రేమ, బ్రేకప్ విషయాలతో మరోసారి వార్తలలో నిలిచింది. నటి ఇనయా సుల్తానా ఇటీవల రామ్ గోపాల్ వర్మతో కలిసి చేసిన డాన్స్ వీడియోతో ఒక్కసారిగా ఫేమస్ అయిన సంగతి తెలిసిందే. ఈ వీడియో వైరల్ అయిన తర్వాత ఆమె ఎదుర్కొన్న వ్యక్తిగత సవాళ్లను, సినీ రంగంలో ఆమె ప్రయాణాన్ని గురించి ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు.నటి ఇనయా సుల్తానా ఇటీవల రామ్ గోపాల్ వర్మతో కలిసి చేసిన డాన్స్ వీడియోతో ఒక్కసారిగా ఫేమస్ అయిన సంగతి తెలిసిందే. ఈ వీడియో వైరల్ అయిన తర్వాత ఆమె ఎదుర్కొన్న వ్యక్తిగత సవాళ్లను, సినీ రంగంలో ఆమె ప్రయాణాన్ని గురించి ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు.ఆర్జీవీతో జరిగిన తన పుట్టినరోజు వేడుకలో డాన్స్ చేసిన తర్వాత వీడియో అనుకోకుండా వైరల్ అయిందని ఇనయా తెలిపారు. దీని ప్రభావం తన కుటుంబంపై తీవ్రంగా పడిందని, వారు తనను దూరం పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ మద్దతు లేకుండే సినీ రంగంలోకి ప్రవేశించిన ఇనయా, చిన్నతనం నుండి నటిగా ఎదగాలని కలలు కన్నారు.ఆర్జీవీతో జరిగిన తన పుట్టినరోజు వేడుకలో డాన్స్ చేసిన తర్వాత వీడియో అనుకోకుండా వైరల్ అయిందని ఇనయా తెలిపారు. దీని ప్రభావం తన కుటుంబంపై తీవ్రంగా పడిందని, వారు తనను దూరం పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ మద్దతు లేకుండానే సినీ రంగంలోకి ప్రవేశించిన ఇనయా, చిన్నతనం నుండి నటిగా ఎదగాలని కలలు కన్నారు.ఆమె ఇంటి నుండి బయటకు రావడాన్ని కుటుంబం అంగీకరించలేదని, ముఖ్యంగా వైరల్ వీడియో తర్వాత బంధువులు కూడా తీవ్రంగా వ్యతిరేకించారని ఆమె చెప్పారు. ఇంటి నుండి కేవలం రూ.100తో బయలుదేరిన ఇనయా, హైదరాబాద్‌లో హాస్టల్ ఫీజుల కోసం చిన్న చిన్న క్యారెక్టర్లు చేస్తూ చాలా కష్టాలు అనుభవించారు. ఆమె ఇంటి నుండి అంగీకరించలేదని, ముఖ్యంగా వైరల్ వీడియో తర్వాత బంధువులు కూడా తీవ్రంగా వ్యతిరేకించారని ఆమె చెప్పారు. ఇంటి నుండి కేవలం రూ.100తో బయలుదేరిన ఇనయా, హైదరాబాద్‌లో హాస్టల్ ఫీజుల కోసం చిన్న చిన్న క్యారెక్టర్లు చేస్తూ చాలా కష్టాలు అనుభవించారు.

# పవన్ కళ్యాణ్ డైలాగ్ ఫాలో అవుతున్న శ్రీ విష్ణు



పవన్ కళ్యాణ్ గబ్బర్ సింగ్ సినిమాలో చెప్పిన నాతో నాకే పోటీ అనే డైలాగ్ ప్రస్తుతం నటుడు శ్రీ విష్ణుకు సరిపోతోంది. ఎవరో వచ్చి పోటీ పడకుండా, శ్రీ విష్ణు తన సినిమాలతో తానే పోటీకి దిగుతూ వార్తల్లో నిలుస్తున్నారు. రెండేళ్ల క్రితం విడుదలైన సామజవరగమన చిత్రం తర్వాత కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్గా గుర్తింపు పొంది, ఆయన మార్కెట్ గణనీయంగా పెరిగింది.ప్రస్తుతం శ్రీ విష్ణు మృత్యుంజయ్, విష్ణు విన్యాసం, కామ్రేడ్ కళ్యాణ్ చిత్రాలతో బిజీగా ఉన్నారు. అయితే, మృత్యుంజయ్, విష్ణు విన్యాసం చిత్రాల విడుదల తేదీలు అతి సమీపంలో ఉండటం చర్చనీయాంశంగా మారింది. హుస్సేన్ షా దర్శకత్వంలో రూపొందిన ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ మృత్యుంజయ్ ఫిబ్రవరి 27న విడుదల కానుండగా, యదునాథ్ మారుతీరావు తెరకెక్కించిన విష్ణు విన్యాసం ఫిబ్రవరి 28న థియేటర్లలోకి రానుంది. ఒక రోజు వ్యవధిలో రెండు చిత్రాలు విడుదల కావడం సాధారణంగా జరగదు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794